

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 195 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 11, జూన్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# శాఖల కూర్పులో వీడని ఉత్కంఠ



మంత్రి శాఖలో మార్పులు సంభవించిన ప్రజలకు మేలు జరిగేనా !

అధిష్టానం ముఖ్యనేతల చుట్టూ పైరవీలు చేస్తున్న ఆశవాహక మంత్రులు

మంత్రి శాఖ మార్పులలో ఎక్కడ లేని టెన్షన్

సమర్థవంతమైన నాయకత్వం కోసం తీవ్ర ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ అధిష్టానం

రాష్ట్రంలోని పలువురు ముఖ్య నేతలకు ఢిల్లీ పెద్దల పిలుపు

హెూంశాఖ,విద్యా శాఖలపై కన్నేసిన సీనియర్ నేతలు

గత ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం విద్యాశాఖ హెూదాను కొనసాగించారు

హెూం శాఖకు అన్ని విధాల అర్హుడు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

మంత్రి శాఖల మార్పులలో ఆచితూచి అడుగేస్తున్న ఢిల్లీ పెద్దలు

విమర్శలకు తావివ్వకుండా తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు


విద్యాసంస్థల వ్యాపారవేత్తలకు విద్యాశాఖ కేటాయించొద్దు

కీలక శాఖలను సమర్థవంతంగా నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి : డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

కష్టపడి సాధించుకున్న ప్రభుత్వాన్ని కదలకుండా కాపాడుకోవడం కోసం కాంగ్రెస్ అధిష్టానం తీవ్ర శ్రమ పడుతున్నారని డాక్టర్ బరిగెల శివ తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.18 నెలల పాటు కొనసాగిన మంత్రి పదవులలో ఆర్థిక శాఖ భారీ నీటిపారుదల శాఖ,ఐటీ శాఖ మంత్రులుగా కొనసాగిన మల్లు భట్టి విక్రమార్క ఉత్తంకుమార్ రెడ్డి,దుద్దిళ్ల శ్రీధర్ బాబులు సమర్థవంతమైన నాయకత్వాన్ని కొనసాగించడమే కాకుండా రాజకీయ అనుభవాన్ని పరిపాలనలో కొనసాగిస్తూ ప్రజాపాలనకు దీటుగా ప్రజల మనసులను గెలుచుకున్నారన్నారు.సీఎం రేవంత్ రెడ్డి హెూంశాఖ విద్యాశాఖ (అడ్మినిస్ట్రేషన్) పరిపాలన శాఖను నిర్వర్తిస్తూ హెూంశాఖకు రెట్టింపు విశ్వాసాన్ని తెచ్చి పెట్టారని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారన్నారు.పోలీస్ శాఖ లోనైతే ఉన్నతమైన అధికారులను ఎంపిక చేయడంలో పకడ్బందీ వ్యూహరచనలను కొనసాగించినట్లు అధికారుల ఎంపిక తెలియజేస్తుందన్నారు.హైదరాబాద్ పోలీస్ శాఖకు దేశ స్థాయిలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో అవార్డులు తీసుకురాగల ఉత్తమమైన అధికారులను ప్రజాసేవ కోసం ఎంపిక చేసిన తీరు నా భూతో నా భవిష్యత్తు అన్నారు.పరిపాలన విషయంలో తన సొంత వ్యూహరచనలతో పాటు ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు నిధులు కేటాయించడంలో ప్రతి పైసలు లెక్కలేసుకొని రాష్ట్ర పాలన కోసం ప్రజాసంక్షేమల కోసం ఖర్చులు చేసిన తీరు అభినందనీయం అన్నారు.కొన్నిచోట్ల ఆర్థికపరమైన కఠిన పరిస్థితులను ఎదుర్కొన్నప్పటికిని ఉన్న సొమ్ములో ప్రజలకు ఉపయోగకరమైన సంక్షేమాలను అమలుపరచారన్నారు. శక్తివంతమైన ప్రతిపక్షాలను అటు బిజెపి ఇటు బిఆర్ఎస్ నాయకత్వాలను దీటుగా ఎదుర్కోగల సమర్థవంతమైన పరిపాలన సమర్థవంతమైన న్యాయకత్వాన్ని కొనసాగించుటలో సీఎం రేవంత్ రెడ్డి పూర్తిగా సఫలికృతులైనరన్నారు. ప్రస్తుతం మంత్రి శాఖల మార్పులలో సీనియర్ కాంగ్రెస్ నాయకత్వానికి మొట్టమొదటి ప్రాధాన్యత నివ్వాలని కాంగ్రెస్ అధిష్టానం చూపిస్తున్న చొరవను తెలంగాణ ప్రజలు పూర్తిగా బలపరుస్తూ ఆహ్వానిస్తున్నారు.జ్ఞానానికి కొదవలేని దుదిల్ల శ్రీధర్ బాబు ఉత్తంకుమార్ రెడ్డి భట్టి విక్రమార్కలను సీఎం రేవంత్ రెడ్డి తో పాటు సమానమైన హెూదాలో కొనసాగించే విధంగా హెూంశాఖ విద్యాశాఖ రెవెన్యూ శాఖలను అప్పగించేందుకు కాంగ్రెస్ అధిష్టానం తీవ్ర కసరత్తుల కొనసాగిస్తున్నప్పటికిని గత ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా కొనసాగిన కడియం శ్రీహరి విద్యా శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించినట్లు ఆనవాళ్లు కలవన్నారు.పైగా భారత సైనిక దళాలకు చీఫ్ కమాండెంట్ గా విధులు నిర్వహించిన అపార అనుభవం కలిగిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి హెూం శాఖ కేటాయించే ఆస్కారం ఉందని ప్రజలు భావిస్తున్నారు. అదే క్రమంలో తెలంగాణ రెవెన్యూ శాఖను మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబుకు కేటాయించే

- మిగతా 2లో..



## డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# ఢిల్లీలోనే మకాం వేసిన సిఎం రేవంత్

మంత్రులకు శాఖల కేటాయింపులపై కసరత్తు

కొందరు మంత్రుల శాఖల మార్పుపైనా చర్చ

కెసి వేణుగోపాల్, ఖర్గేలతో సిఎం మంతనాలు

పిలుపు రావడంతో హుటాహుటిన ఢిల్లీకి మంత్రి ఉత్తమ్

2



# బస్ పాస్ ధరల పెంపుపై నిరసన

బస్ భవన్ ముట్టడికి కవిత యత్నం

రోడ్డుపై బైఠాయించడంతో అరెస్ట్

బస్ భవన్ ఎదుట బిఆర్ఎస్వి మెరుపు ధర్నా

7





# ఆడబిడ్డలపై చేయి వేయాలంటేనే భయపడాలి

అనంత జిల్లాలో ఘటనలపై సిఎం చంద్రబాబు సీరియస్

పోలీస్ అధికారులతో సమీక్ష..కఠిన చర్యలకు ఆదేశం

**అమరావతి,జూన్10(జై భీమ్ న్యూస్):**

ఆడబిడ్డలపై చేయి వేయాలంటే భయపడే పరిస్థితిని రాష్ట్రంలో తీసుకురావాలని పోలీస్ ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని రామగిరి మండలంలో ఎనిమిదో తరగతి బాలికపై సామూహిక లైంగిక దాడి ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. ఈ ఘటనలో నిందితులను వెంటనే అరెస్ట్ చేసి.. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంగళవారం అమరావతిలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో చోటు- చేసుకున్న ఘటనలపై ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక యువతి హత్య, మరో బాలికపై సామూహిక అత్యాచారం కేసును వేగంగా

- మిగతా 2లో..

## బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు అనుకూలం

తెలంగాణలో పెట్టుబడులతో షైవా గ్రూప్ భాగస్వామి

రూ.2,125 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఎంవోయూ

ఏడాదిన్నరలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు

ప్రైవేటు రంగంలో లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు

ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

వివరాలు 6లో



# మహిళలపై సజ్జల వ్యాఖ్యలు దారుణం

మూర్ఖుడిలా ప్రవర్తిస్తున్న సజ్జల తదితరులు

ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

వివరాలు 2లో

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# శాఖల కూర్పులో వీడని ఉత్కంఠ

మొదటి పేజీ తరువాయి

ఆస్కారం ఉందన్నారు.ప్రధానంగా పోలీస్ శాఖలో ఎమ్మెల్యేల లేఖల సిఫారసులతో పోస్టింగులు కేటాయిస్తున్న పరిస్థితుల దృష్ట్యా రాజకీయ నాయకులకు అనుకూలమైన,అనుగుణమైన అవకాశవాదమైన పోలీస్ అధికారులను ఎస్ఐ స్థాయి మొదలుకొని పైస్థాయి వరకు పోస్టింగులు తెప్పించుకుంటున్న నాయకుల పట్ల కాంగ్రెస్ అధిష్టానం ప్రభుత్వంపై రాష్ట్ర ఇంటలిజెన్స్ వ్యవస్థపై గుర్రుగా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ చూసిన గత బిఆర్ఎస్ హాయంలో రెస్టు లేకుండా పోస్టింగ్లలో కొనసాగిన ఎస్సైలు, సీఐలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరంతర పోస్టింగులు కొనసాగిస్తూ రాజకీయాలను ప్రభుత్వాలను ఏరకంగా బోల్తా కొట్టిస్తున్నారో దానివల్ల ప్రజలకు ఎంత తీవ్ర అన్యాయం జరుగుతుందో ప్రభుత్వం పసిగడ్డ లేకపోయిందన్నారు.భారత రాజ్యాంగం నియమం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి 18 మంది మంత్రులను కొనసాగించుకునే అవకాశం ఉంటుండగా ప్రస్తుతానికి నూతనంగా ఎన్నిక చేయబడిన మంత్రులతో పాటు 15 మంది మంత్రులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా వివిధ మంత్రి శాఖలో కొనసాగిస్తుందన్నారు.నూతనంగా ఎన్నిక చేయబడిన మంత్రులతో పాటు పాత మంత్రులలో శాఖల వారీగా పరిపాలనలో నిరుత్సాహం ఏర్పడుతుండగా ప్రజా పాలన భారం ఒక్క సీఎం రేవంత్ రెడ్డి మీదనే పడుతుండగా సీనియర్ నాయకులైన పరిజ్ఞానవంతులైన దుద్దిళ్ల శ్రీధర్ బాబు ,ఉత్తమ్ కుమార్ రెడ్డి, బట్టి విక్రమార్కలకు ప్రధాన శాఖలను కేటాయిస్తూ వాళ్ల సేవలను ఉపయోగించుకొని ప్రభుత్వానికి బలాన్ని చేకూర్చే విధంగా శాఖలో మార్పు చేయబోతున్నట్లు అధిష్టానం చేస్తున్న ప్రయత్నాలు తెలియజేస్తున్నాయన్నారు. ఇప్పటికే ముఖ్య నేతలు అంతా ఢిల్లీలో మఖం వేసి కాంగ్రెస్ అధిష్టానాన్ని కాకా పడుతూ మంత్రి పదవుల కోసం మంత్రి పదవి శాఖలలో జరగబోయే ప్రధాన శాఖలు లభించే విధంగా ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.ఆర్థిక,రెవెన్యూ భారీ నీటిపారుదల శాఖలలో మార్పులు సంభవించేనా వేచి చూడాలన్నారు.ధరణి చట్టానికి దీటుగా భూభారతి చట్టం ఇప్పటివరకు ప్రజలకు చేసిన ఉపయోగం గానీ మేలు గాని ఏమీ లేదన్నారు.రాష్ట్రంలో అత్యంత విలువైన శాఖగా కొనసాగుతున్న రెవెన్యూ శాఖ రెవెన్యూ అధికారుల చేతుల్లో కీలుబొమ్మగా మారిపోయి నేరుగా కలెక్టర్ స్థాయి అధికారులే భూ వ్యాపారాలకు పాల్పడే దుర్మార్గపు స్థితికి రాష్ట్ర రెవెన్యూ శాఖ నెట్టివేయబడిందన్నారు.అధికారుల తీరు పట్ల మార్పులు రాకపోవడంతో ప్రజలు రైతులు తెగ ఇబ్బందులు పడుతున్న ప్రతి సందర్భంలో భూ వ్యాపారులు వ్యాపారస్తులు అత్యధికమైన లాభాలను పొందుకుంటూ పాత ధరణి చట్టాన్ని కొత్త భూభారతి రూపంలో వాడుకుంటున్నారన్నారు.ధరణి చట్ట నిర్మాణ కర్తలో ప్రధానమైన అధికారి ప్రస్తుత రెవెన్యూ కమిషనర్ భూభారతి చట్టంలో కీలక అధికారిగా, చైర్మన్గా ఉండగా రెవెన్యూ శాఖకు న్యాయం ఎలా జరుగుతుందన్నారు.మిగిలిన మంత్రుల శాఖలలో మార్పులు సంభవించబోతున్నట్లు వస్తున్నటువంటి వార్తలలో ఊహాగానాలు ఎంతో నిజమెంతో కొద్ది రోజుల్లో తేలిపోతుందన్నారు.ప్రజా సంక్షేమాలను అమలుపరిచే విధంగా మంత్రిత్వ శాఖలోని కేటాయింపులు మంత్రి శాఖలలోని మార్పులు ప్రజాభిష్టానం మేరకు ప్రజలను మెప్పించే విధంగా జరగాలని రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీ కాంగ్రెస్ కలసికట్టుగా ప్రజలకు ఏ విధంగా మేలు చేకూర్చడం జరుగుతుందో వేచి చూడాలన్నారు.మంత్రిత్వ శాఖలలో ఇప్పటికే పలురకాల పైరవీరులకు చోటిచ్చారని ప్రజలు భావిస్తున్న తరుణంలో అధిష్టానం నిర్ణయం ప్రజలకు అనుకూలంగా ఉంటుందా నాయకులకు అనుకూలంగా ఉంటుందా వాటికి భిన్నంగా పైరవీలను ఎంపిక చేసే విధంగా ఉంటుందా? వేచి చూడాలన్నారు. ప్రజల కోసం నిజాయితీగా కష్టపడుతున్న నాయకులకు ప్రథమ స్థానం కేటాయిస్తూ సమర్థవంతమైన నాయకత్వాన్ని బలపరిచే విధంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని మంత్రి శాఖల మార్పు తగిన రీతిలో సామాజిక న్యాయాన్ని పాటించే విధంగా నిర్ణయం జరగాలన్నారు.ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో వ్యాపారాలకు పెట్టింది పేరుగా పరిపాలన సాగుతుందని కాంట్రాక్టర్ల విషయాలలో నాయకులు డబ్బులు దండుకుంటున్నారని విమర్శలు సంభవించబడుతుండగా నేడు తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న మంత్రి శాఖల కూర్పు వేడిని పుట్టిస్తూ రాజకీయాన్ని ఒక్కసారిగాముందుకు తీసుకెళుతుందన్నారు.ప్రజల మేలుకొరకు జరగబోయే ప్రతిష్టాత్మకమైన నిర్ణయాల్లో వ్యాపారాలకు రాజకీయాలకు అనుగుణమైన నాయకత్వాన్ని బలపరచుకుంటారా ప్రజా సేవ కొరకు ప్రజాసంక్షేమల కొరకు సమర్థవంతమైన నాయకులను ఎంపిక చేస్తారా ఏం జరగబోతుందో ప్రజలతో పాటు తెలంగాణ వాదులు ఆత్రుతగా ఉత్కంఠంగా ఎదురుచూస్తున్నారన్నారు.ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో విచ్చలవిడిగా కొనసాగుతున్న ప్రజా అణిచివేత విధానం, ప్రభుత్వ అధికారుల ఒంటెద్దు పోకడలు,అన్ని ప్రభుత్వ శాఖలలో విచ్చలవిడిగా దుబారాగా కొనసాగుతున్న అవినీతి ప్రజాస్వామికమైన విలువలను పెంచి పోషించే విధంగా కొంతమంది మంత్రులు అసాంఘిక శక్తులను భూకబ్జాదారులను వ్యాపారస్తులను పెంచి పోషిస్తున్న తీరుపట్ల తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై గతంలో పెట్టుకున్న విశ్వాసం దినదినానికి తగ్గిపోతుండడంతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజా పాలనను బలమైన శక్తిగా నిలుపడం కోసం మంత్రి శాఖల కేటాయింపు మంత్రిత్వ శాఖలోని మార్పులను రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ అధిష్టానం ఎవిదవైనటువంటి నిష్పక్షపాతాన్ని నిజాయితీని నిరాడంబరతను నిలువెత్తు ప్రజాభిప్రాయాన్ని బలపరుస్తుందో తెలంగాణ వాదులు గమనించువారై ఉండాలన్నారు.

# అర్ధరాత్రి పోలీస్ వీరంగం..

**వర్ధన్నపేట్ ఎస్సై పైశాచికం..!**
**వరంగల్ వర్ధన్నపేటలో దారుణం..!**
**బైక్ ఆపలేదనీ చెంప చెల్లుమనించిన ఎస్ఐ బాబు**
**తమ బైక్,సెల్ఫోన్లు తీసుకెళ్లి తమ కుటుంబాన్ని పోలీసులు అడవిలో వదిలేశారని బాధితుల కన్నీరు**
**రాత్రంతా బోరున విలపిస్తూ దిక్కుతోచని స్థితిలో రోడ్డుపై కూర్చున్నామని వెల్లడి**
**ఎస్ఐ పై చర్యలు తీసుకోవాలని కోరిన భార్య, పిల్లలు**

**వరంగల్ (జై భీమ్ క్రైమ్)**

అర్ధరాత్రి చిమ్మ చీకట్లో కుటుంబంతోపాటు వెళుతున్న బైకును ఓ పోలీస్ అధికారి ఆపేందుకు ప్రయత్నించాడు. అయితే సదరు వ్యక్తి భయపడి బైక్ ఆపకుండానే వెళ్లిపోయాడు.దీంతో చిర్రెత్తుకొచ్చిన సదరు పోలీస్ ఆ కుంటుంబానికి నరకం చూపించాడు.రాత్రంతా అడవిలోనే పిల్లలు భార్యతో బాధితుడిని ఉంచాడు. ఈ షాకింగ్ ఘటన వరంగల్ జిల్లాలో సోమవారం (జూన్ 9) వెలుగులోకి వచ్చింది.

అసలేం జరిగిందంటే.. వర్ధన్నపేటలోని రామవరం గ్రామానికి చెందిన బాలకృష్ణ భార్యా,ఇద్దరు పిల్లలు ద్విచక్ర వాహనంపై సోమవారం(జూన్ 9) రాత్రి వెళ్తున్నాడు. అదే సమయంలో గ్రామశివారులో నిన్న రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు పోలీసులు నిర్వహిస్తున్నారు.ఇంతలో ఎస్ఐ చందర్ దంపతుల వాహనాన్ని ఆపేందుకు ప్రయత్నించాడు. అయితే బాలకృష్ణ అపకుండా ముందుకు వెళ్లాడు.ఆపమన్న వెంటనే బైక్ ఆపలేదని శివమెత్తిన ఎస్ఐ చందర్ రాత్రంతా ఆ కుటుంబాన్ని అడవిపాలు చేశాడు.బార్య పిల్లల ముందే అతని చెంప చెల్లుమనిపించిన ఎస్సై ఆయన వాహనం పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి ఆ కుటుంబాన్ని చిమ్మచీకట్లో నడిరోడ్డుపై





వదిలేశాడు.దీంతో ఆ కుటుంబం రాత్రంతా బోరున విలపిస్తు దిక్కుతోచని స్థితిలో రోడ్డుపైనే కూర్చున్నారు. బండి ఆపలేదని తన భర్తను అకారణంగా కొట్టి,బండి తీసుకెళ్లిన ఎస్ఐ పై చర్యలు తీసుకోవాలని బాధితుడి బార్య, పిల్లలు డిమాండ్ చేస్తున్నారు.రక్షణ కల్పించవల్సిన పోలీసులే ఇలా సామాన్యులపై కక్ష్య సాధింపులు చేయడం ఏంటని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఢిల్లీలోనే మకాం వేసిన సిఎం రేవంత్

**మంత్రులకు శాఖల కేటాయింపులపై కసరత్తు**
**కొందరు మంత్రుల శాఖల మార్పుపైనా చర్చ**
**కెసి వేణుగోపాల్, ఖర్గేలతో సిఎం మంతనాలు**
**పిలుపు రావడంతో హుటాహుటిన ఢిల్లీకి మంత్రి ఉత్తమ్**

**హైదరాబాద్,జూన్10(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ మంత్రుల శాఖల్లో భారీ మార్పులకు అవకాశం ఉన్నట్లు సమాచారం. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుతో పాటు శాఖల మార్పులపైన కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే రెండురోజులుగా ఢిల్లీలో మకాం వేసిన సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేతల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఢిల్లీ నుంచి పిలుపు వచ్చింది. దీంతో ఆయన హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఇకపోతే సోమవారం కాంగ్రెస్ కార్యదర్శి కేసీ వేణుగోపాలతో గంటకుపైగా రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సీఎం రేవంత్ రెడ్డి బేటి అయ్యారు. ఖర్గేతో భేటీ తరువాత మంత్రుల శాఖల మార్పులు ఖరారు కానున్నాయి సమాచరం. అలాగే కొత్త మంత్రులకు కూడా శాఖల కేటాయింపు జరుగుతుంది. ఈ క్రమంలో ప్రస్తుతం వివిధ శాఖలను నిర్వహిస్తున్న మంత్రుల శాఖల్లో కూడా మార్పులు చోటుచేసుకుంటాయని ప్రచారం నడుస్తోంది. మంత్రి పదవులే కాదు.. శాఖల కేటాయింపుల్లోనూ సామాజిక న్యాయంకు ప్రాధాన్యత నివ్వాలని కాంగ్రెస్ అధిష్టానం పేర్కొంది. కొందరు మంత్రుల పనితీరు సరిగా లేదంటూ ఇప్పటికే కొందరు పార్టీ నేతలు అధిష్టానానికి నివేదించారు. అలాగే మంత్రుల పనితీరుపై ఇప్పటికే పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అధిష్టానానికి నివేదిక ఇచ్చారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, వివిధ స్థాయి నేతలతో భేటీలో అందిన సమాచారం ఆధారంగా ఆమె నివేదికలు రూపొందించారు. కీలక శాఖల బాధ్యతలు అన్ని కొందరు మంత్రులే నిర్వహిస్తుండటంతో పని భారం కారణంగా కొన్ని శాఖల్లో ఆశించిన ఫలితాలు రావట్లేదనే అంచనలో కాంగ్రెస్ ముఖ్య నేతలు ఉన్నారు. మంత్రుల పనితీరు వ్యవహార శైలిపై కేసి వేణుగోపాల్ గతంలోనే ఢిల్లీలో సమావేశం నిర్వహించి సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ పాలనా వ్యవహారాలు, మంత్రుల వ్యవహార శైలి, పనితీరుపై తన అంచనాలను అధిష్టాన ముఖ్యులతో సీఎం రేవంత్ రెడ్డి పంచుకున్నారు. విద్య, మున్సిపల్ పట్టణాభివృద్ధి, హోం, న్యాయం సహా పదికి పైగా కీలక శాఖలు ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. ప్రస్తుతం ముఖ్యమంత్రి వద్ద ఉన్న మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖను విడగొట్టి మున్సిపల్ శాఖను మరొకరికి ఇచ్చే అవకాశం ఉంది. కాగా తనకు విద్యుత్తు లేదా విద్యాశాఖ ఇవ్వాలని వివేక్ కోరుతున్నారు. ప్రస్తుతం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వద్ద విద్యుత్ శాఖ ఉంది. త్వరలో కొన్ని కార్పొరేషన్ చైర్మన్ పోస్టులను భర్తీ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా తెలంగాణలో కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులకు శాఖల కేటాయింపుపై హస్తినలో కసరత్తు మొదలైంది. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం ఢిల్లీలోని ఇందిరా భవన్లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయి దాదాపు గంటసేపు చర్చించారు. మంత్రులకు శాఖల కేటాయింపుపైనే ప్రధానంగా వీరి చర్చ సాగినట్టు– తెలిసింది. ప్రస్తుతం మంత్రివర్గంలో ఎవరెవరి దగ్గర ఏయే శాఖలున్నాయి? రెండు, మూడు మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారెవరు? కొత్తగా మంత్రివర్గంలో చేరిన వాకిటి శ్రీహరి, గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్కు ఏ శాఖలు కేటాయించాలి? అనే అంశాలపై సుధీర్ఘంగా చర్చించినట్టు సమాచారం. దీనికి సంబంధించిన జాబితాను కేసీ వేణుగోపాల్కు సీఎం రేవంత్ అందించినట్టు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలను కొత్తవారికి కేటాయించే అంశంపై సమాలోచన జరిగినట్టు– తెలుస్తోంది. అయితే, ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలన్నీ ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. అందులో ప్రధానమైనవి.. విద్య, పురపాలకం, హోం, గనులు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ–సంక్షేమం, వాణిజ్య పన్నులు, పశుసంవర్ధక శాఖ, న్యాయ, కార్మిక, క్రీడలు యువజన శాఖ. వీటిలో విద్యా శాఖను తనకు కేటాయించాలని గడ్డం వివేక్ కోరుతున్నట్టు– తెలిసింది. ఇదే విషయాన్ని మల్లికార్జున ఖర్గేకు సైతం తెలియజేసినట్టు– సమాచారం. అయితే, వివేక్కు కార్మిక, మైనింగ్, క్రీడల శాఖ.. అడ్లూరి లక్ష్మణ్కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, వాకిటి శ్రీహరికి పశు సంవర్ధక, యువజన, న్యాయ లేదా మత్స్య శాఖ కేటాయించే అవకాశం ఉన్నట్టు– జోరుగా ప్రచారం జరుగుతోంది. దీంతోపాటు–.. మంత్రివర్గంలో స్థానం దక్కుతుందని ఆశించి నిరాశ చెందిన వారి ప్రభావమెంత వారిని శాంతింపజేయడం ఎలా అనే అంశాలపై కూడా కేసీ, రేవంత్ రెడ్డి మధ్య చర్చ జరిగినట్టు సమాచారం. మంత్రివర్గంలో మరో ముగ్గురికి అవకాశం ఉన్న నేపథ్యంలో మిగిలిన వారికి ఈసారి చోటు– కల్పిస్తామనే నమ్మకం కలిగించాలని రేవంత్ రెడ్డికి కేసీ సూచించినట్టు తెలిసింది. అలాగే.. ప్రస్తుతం కీలక మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారి వ్యవహారశైలి, పనితీరు తదితర అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నట్టు– సమాచారం. ఈ నేపథ్యంలో ఒకరిద్దరి మంత్రుల శాఖల్లో మార్పులు చేసే అవకాశం ఉన్నట్టు– కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే ఉత్తమ్కు పిలుపు రావడంతో అనుమానలు బలపడుతున్నాయి. ఉత్తమ్ నీటిపారుదలతో పాటు పౌరసరఫరాల శాఖ నిర్వహిస్తున్నారు. దీంతో ఆయన శాఖల్లో మార్పులు జరగవచ్చని అంటున్నారు.

# మహిళలపై సజ్జల వ్యాఖ్యలు దారుణం

**మూర్ఖుడిలా ప్రవర్తిస్తున్న సజ్జల తదితరులు**
**ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**

**అన్నమయ్య,జూన్10(జై భీమ్ న్యూస్):**

అమరావతి మహిళలపై వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఆమె మీడియాతో మాట్లాడారు. మహిళలను కించపరుస్తూ సజ్జల ఒక మూర్ఖుడిలా మాట్లాడారని మండిపడ్డారు. వైకాపా చేసిన తప్పునే మళ్లీ మళ్లీ చేస్తోందన్నారు. సజ్జల కుమారుడు భార్గవ్రెడ్డి సోషల్మీడియాను అడ్డుపెట్టుకొని నాపై కూడా దుష్ప్రచారం చేశారు. వైఎస్ కుమార్తె, ఒక మహిళ అని కూడా చూడకుండా కించపరిచారు. జగన్ అందరినీ నా అక్కాచెల్లెళ్లు అంటారు.. కానీ, ఆయన సొంత చెల్లికే మర్యాద లేదు. ఇక రాష్ట్రంలోని మహిళలను ఏం గౌరవిస్తారని విమర్శించారు. ఏపీ మహిళలను ఉద్దేశించి వైసీపీ నేత సజ్జల రామకృష్ణా రెడ్డి చేసిన వ్యాఖ్యలు పెను దుమారాన్ని రేపుతున్నాయి. సజ్జల వ్యాఖ్యలను ప్రతీ ఒక్కరూ ఖండిస్తున్నారు. తాజాగా వైసీపీ నేత చేసిన కామెంట్స్పై వైఎస్ షర్మిలా రెడ్డి స్పందిస్తూ.. మహిళల మీద సజ్జల రామకృష్ణా రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నా మన్నారు. మూర్ఖుడిలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మహిళలను పిశాచులతో పోల్చుతారా.. మహిళలను రాక్షసులు అంటారా అంటూ ఫైర్ అయ్యారు. సంకర జాతి అని మహిళలను అవమానిస్తారా అని అన్నారు. చేసిన తప్పుకి క్షమాపణ చెప్పడానికి ఎందుకు నామోషీ అని ప్రశ్నించారు. వైసీపీ చేసిన తప్పును మళ్ళీ మళ్ళీ చేస్తోందన్నారు. ఇదే సజ్జల కొడుకు సోషల్ మీడియాను అడ్డుపెట్టుకొని తనను కూడా వదిలి పెట్టలేదన్నారు. సైతాన్ సైన్యంతో తన మీద తప్పుడు ప్రచారం చేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ బిడ్డ అని, ఒక మహిళా అని చూడకుండా కించపరిచారని అన్నారు. జగన్ నా అక్క చెల్లెళ్ళు అంటారని.. కానీ జగన్ సొంత చెల్లికే మర్యాద లేదని.. ఇక రాష్ట్రంలో వీళ్ళు మహిళలకు ఏం గౌరవం ఇస్తారు అంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ మహాసముద్రమన్నారు. సముద్రంలో మంచితో పాటు చెత్త కూడా ఉంటుందని తెలిపారు. అప్పుడప్పుడు చెత్త పైకి వస్తుందన్నారు. పార్టీ అభివృద్ధి చెందుతుంటే లాగే వాళ్ళు కూడా ఉన్నారన్నారు. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. పార్టీకి క్రమశిక్షణ కమిటీ ఉందని.. అటు–వంటి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. పార్టీపై దుష్ప్రచారం చేస్తే ఊరుకునేది లేదని వైఎస్ షర్మిలా రెడ్డి హెచ్చరించారు.

# ఆడబిడ్డలపై చేయి వేయాలంటేనే భయపడాలి

మొదటి పేజీ తరువాయి

విచారణ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పక్కా ఆధారాల సేకరణతో నిర్దిష్ట సమయంలో నిందితులకు శిక్ష పడేలా చూడాలని అధికారులకు ఆయన సూచించారు. పోలీసులకు పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నానన్నారు. గంజాయి బ్యాచ్ ఆట కట్టించాలని స్పష్టం చేశారు. ఇక ఈ రెండు ఘటనల్లో దర్యాప్తు, చర్యల వివరాలను సీఎం చంద్రబాబుకు ఈ సందర్భంగా డీజీపీ, ఉన్నతాధికారులు వివరించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని రామగిరి మండలంలో ఎనిమిదో తరగతి చదువుతోన్న దళిత బాలికపై గత రెండేళ్లుగా అత్యాచారం జరుగుతోంది. ఈ ఘటనలో యువకుల నుంచి 60 ఏళ్ల వృద్ధుల వరకు ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటన చాలా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీంతో ఆరుగురు నిందితులను మంగళవారం అచ్చంపల్లి వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. మరో ఏడుగురు నిందితులు పరారీలో ఉన్నారు. వారిని సైతం అరెస్ట్ చేస్తామని శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ రత్న వెల్లడించారు. బాధితురాలని వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించామన్నారు. అలాగే బాధితురాలికి పూర్తి భద్రత కల్పించామని స్పష్టం చేశారు.

# పాక్ ఉగ్రవాద చర్యలను ఏమాత్రం సహించం

**ఇలాగే కొనసాగితే పాక్లో చొచ్చుకు వెళ్లి దాడి చేస్తాం**
**విదేశాంగ మంత్రి జై శంకర్ ఘాటు హెచ్చరికలు**

**బ్రసెల్స్,జూన్10(జై భీమ్ న్యూస్):**

ఉగ్రదాడులతో రెచ్చగొడితే పాక్స్థాన్ లోపలకు చొచ్చుకెళ్లి మరీ భారత్ దాడులు చేస్తుందని విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ దాయాది దేశాన్ని మరోమారు హెచ్చరించారు. పహల్గాం వంటి పాశవిక ఉగ్రదాడులకు టెర్రరిస్టు సంస్థలు, వారి నేతలు పాల్పడితే దెబ్బకు దెబ్బ తీస్తామని స్పష్టం చేశారు. బహిరంగంగా పాక్ ఉగ్రవాదులకు శిక్షణను ఇస్తూ వారిని భారత్పైకి ఉసిగొల్పుతున్నారని, దీనిని ఇకముందు సహించేది లేదన్నారు. పహల్గాం ఉగ్రదాడికి జవాబుగా భారత్ ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన నెల రోజుల అనంతరం యూరప్లో జైశంకర్ పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా బెల్జియం, లక్సంబర్గ్లో భారత సంతతి ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఎంతో మంది అమాయకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులకు బహిరంగంగానే పాకిస్థాన్ శిక్షణ ఇస్తూ, వారిని ఇండియాపైకి ఉసిగొలుపుతోందని కేంద్రమంత్రి దుయ్యపట్టారు. ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదన్నారు. భారత్పై దాడులకు ఉగ్రవాదాన్ని ఒక సాధనంగా పాకిస్థాన్ మార్చుకుందని, ఇదే రెండు దేశాల మధ్య సమస్యలకు దారితీస్తోందని చెప్పారు. పాక్తో గత నెలలో యుద్ధం చెలరేగడానికి దారి తీసిన పరిస్థితులు ఇప్పటికీ అలాగే ఉన్నాయా? అనే ప్రశ్నకు జైశంకర్ బదులిచ్చారు. ఉగ్రవాదంతో ఉద్రిక్తతలు పెంచడానికే వాళ్లు కట్టుబడి ఉంటే ఆ పరిస్థితులు ఉన్నట్టేనని ఆయన సమాధానమిచ్చారు. యుద్ధం సందర్భంగా జరిగిన నష్టంపై కేంద్రమంత్రిని ప్రశ్నించగా.. సంబంధిత అధికారులు ఇందుకు సిద్ధంగా ఉన్నప్పుడు వెల్లడిస్తారని చెప్పారు. ఉగ్రవాదం అనేది ఏ రెండు దేశాలకో సంబంధించిన అంశంగా చూడరాదని, ప్రపంచ సమస్యగానే చూడాలని అన్నారు. ఈ సమావేశంలో బెల్జియం విదేశాంగ మంత్రి మాక్సిమ్ ప్రెవోట్ సైతం పాల్గొన్నారు.

# భార్యపై అనుమానంతో హత్య

హైదరాబాద్ : కలకాలం తోడు నీడగా ఉండాల్సిన భర్త అనుమానంతో భార్యను కడతేర్చాడు. వివాహేతర సంబంధం ఉందనే కారణంతో భార్యను చున్నీతో ఉరివేసి చంపాడు. ఈ దారుణ ఘటన హైదరాబాద్ సరూర్నగర్లో చోటుచేసుకుంది. భార్యను చంపిన తర్వాత భర్త పోలీసులకు లొంగిపోయాడు. తన భార్యను తానే చంపినట్లు పోలీసులకు చెప్పాడు. కేసు నమోదు చేసుకున్న సరూర్నగర్ పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి పరిశీలించారు. తూర్పుగోదావరి కొమ్మనపల్లికి చెందిన భార్య భర్తలు మరియాదాస్, అమృత పొట్టకూటికోసం హైదరాబాద్ వచ్చారు. గత మూడేళ్లుగా సరూర్నగర్లో ఉంటున్నారు. వివాహేతర సంబంధాలపై దంపతుల మధ్య తరచూ గొడవలు జరిగేవి. మంగళవారం అమృత ఫోన్ మాట్లాడుతుండగా.. మరియాదాస్ గొడవ పడ్డాడు. ఇద్దరి మధ్య గొడవ పెద్దది కావడంతో మరియాదాస్ కోపోద్రిక్తుడయ్యాడు. మెడకు చున్నీ బిగించి భార్య అమృతను చంపేశాడు.

# సంపాదకీయం

## అక్షర సంకల్పానికి తూట్లు !

ప్రతి ఆవాసంలోనూ స్కూలు పెట్టి పిల్లలకు విద్యను చేరువ చేయాలన్న సంకల్పంతో ఏర్పాటు చేసిన ఏకోపాధ్యా పాఠశాలలు కనుమరుగు అయ్యాయి. ప్రభుత్వ పాఠశాలలను ఓ క్రమపద్దతిలో ప్రైవేట్ పాఠశాలలు మింగేశాయి. దీంతో మారుమూల గ్రామాల ప్రజలకు ప్రైవేట్ స్కూళ్లు దిక్కయ్యాయి. వారు మెల్లగా గ్రామాలకు బస్సులను పెట్టి, మండల కేంద్రాల్లో స్కూళ్లు పెట్టి, అందమైన బొమ్మలు చూపి ముగ్గులోకి దించుతూ వచ్చారు. ఇలాగత దశాబ్దకాలంగా ప్రైవేట్ స్కూళ్ల విజృంభణతో ప్రభుత్వ పాఠశాల లు కనుమరుగు అయ్యాయి. ఉమ్మడి ఎపిలో ఇలా అనేక స్కూళ్లు మూతపడ్డాయి. రాష్ట్ర విభజన తరవాత కూడా పాలకులు ఇదే ధోరణి అవలంబించడంతో అనేక పాఠశాలలు మూతపడ్డాయి. డిఎస్సీల గొడవ, జీతాల గొడవ లాంటివి లేకుండా చేసే కుట్రలో భాగంగా అనేక స్కూళ్లను మూసేశారు. ఘనత వహించిన తెలంగాణలో కెసిఆర్ సర్కార్ ఈ విషయంలో వడివడిగా అడుగులు వేసింది. అందుకే విద్యారంగంలో తీసుకున్న చర్యలు క్షేత్రస్థాయిలో ఎలాంటి ప్రభావం చూపలేదు. పేదలకు విద్య అందించాలన్న ఆలోచన లేకుండా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకున్నాయి. ఇంగ్లీష్ మీడియం ఆశ చూపి స్కూళ్ల విలీనంతో చిన్నపిల్లలు తమ సమీప స్కూళ్లకు వెళ్లే అవకాశం కోల్పోయేలా చేసిన ఘనతను నాటి సిఎం జగన్ సాధించారు. ఒకప్పుడు విద్యను గ్రామస్థాయికి తీసుకుని వెళ్లాలన్న సంకల్పంతో ఏకోపాధ్యాయ పాఠశాలలను ప్రారంభించారు. చిన్న గ్రామానికి కూడా స్కూలు ఉండాలన్న సంకల్పం వచ్చింది. అక్కడ ఒక్కరే టీచర్‌ను నియమించి నడిపించారు. దీంతో అనేక గ్రామాల్లో ఏకోపాధ్యాయ స్కూళ్లు ఏర్పడ్డాయి. తల్లిదండ్రులు తమపిల్లలను ఉన్న ఊర్లోని స్కూలుకు పంపడం వల్ల అక్షరజ్ఞానం వచ్చింది. ఇది అక్షరాస్యతకు తోడ్పడింది. అక్షరాస్యతను పెంచే క్రమంలో ఇదో విప్లవాత్మక చర్యగా చూడాలి. ఈ లక్ష్యం దెబ్బతినకుండా ప్రభుత్వాలు మరింత పకడ్బందీగా విద్యావ్యవస్థను అమలు చేయాల్సింది పోయి వాటిని మూతేశారు. ప్రభుత్వాలు జీతాల భారం తగ్గించుకునే క్రమంలో స్కూళ్ల విలీనం చర్యలకు పూనుకున్నాయి. దీనివల్ల సామాన్యులకు ప్రభుత్వ విద్య దూరం అయ్యింది. ఇది కూడా కార్పోరేట్ కుట్రలో భాగమే అని చెప్పాలి. వారు వెనకవుండి ఆడించిన కారణంగానే ప్రభుత్వాలు ఈ చర్యలకు దిగాయి. ఈ సమస్యను అర్థం చేసుకోకుండా ప్రాథమిక పాఠశాలలను.. ప్రాథమి కోన్నత, ఉన్నత విద్యాపాఠశాలల్లో విలీనం చేసారు. గతంలో పాలించిన జగన్ నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర నిరసన వ్యక్తం అయ్యింది. మా పాఠశాలను వేరే పాఠశాలలో విలీనం చేయవద్దంటూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చేశారు. నిజానికి ప్రతి గ్రామానికి పాఠశాల ఉండాలన్న సంకల్పం దెబ్బతనికుండా చూడాల్సిన ప్రభుత్వం విలీనం పేరుతో ఇలా చేయడంతో సామాన్యులకు విద్యను దూరం చేశారు. అలాగే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే తంతు కొనసాగింది. ఇలా వందలాది పాఠశాలలను మూసివేశారు. ఇదంతా కుట్రపూరితంగా జరిగిన కార్యక్రమంగా గుర్తించాలి. దీంతో ప్రైవేట్ విద్యా సంస్థలు తమ విస్తరణకు అవకాశంగా తీసుకున్నాయి. గ్రామాలకు బస్సులను నడుపుతూ, మండల కేంద్రాల్లో స్కూళ్లను పెడుతూ, వాటిని పెంచుకుంటూ వచ్చారు. దీంతో విధిలేక తల్లిదండ్రులు ఇంటిముందుకు వచ్చే బస్సులో తమ పిల్లలను ప్రైవేట్ స్కూళ్లకు పంపుతున్నారు. దీంతో వారిపై ఆర్థికభారం పడుతోంది. అనివార్యంగా ఇప్పుడు గ్రామాల్లో ప్రజలు తమ పిల్లను ప్రైవేట్ స్కూల్లకు బలిచేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం పెట్టాలన్న సంకల్పం మంచిదే అయినా గ్రామాలకు పాఠశాలలను దూరం చేయడం మాత్రం సరికాదు. ప్రాథమిక పాఠశాలలను విలీనం చేయడం ద్వారా తమ పిల్లలు బడులకు దూరమవుతారంటూ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్న తీరు ప్రభుత్వం వెంటనే గుర్తించి దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి. సంస్కరణల పేరుతో పాఠశాలలను మూసివేస్తామంటే ఎలాగని గతంలోనే ఎపి హైకోర్టు నిలదీసింది. జాతీయ విద్యావిధానమంటూ విద్యాహక్కు చట్టానికి విరుద్ధంగా పాఠశాలల విలీనం, ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ఎలా చేపడతారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. విద్యాహక్కు చట్టం మేరకు విద్యార్థులు, ఉపాధ్యాయుల నిష్పత్తిని పాటిస్తున్నట్లు కనిపించడం లేదని కూడా హైకోర్టు అభిప్రాయ పడింది. ప్రాథమిక విద్య మాతృభాషలోనే ఉండాలని విద్యా హక్కు చట్టం చెబుతోంది. సర్కారు చర్యలు విద్యా వ్యవస్థను బలపరిచేలా ఉండాలే కానీ నిర్వీర్యం చేసేలా ఉండకూడదని పాలకులగుర్తించడం లేదు. నూతన విద్యా విధానం అమలు పేరుతో పాఠశాల విద్య దెబ్బతినకుండా, పిల్లలకు పాఠశాలలు దూరం కాకుండా చూసుకోవాలి. పాఠశాలల విలీనం, ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ద్వారా స్కూళ్ల సంఖ్యను తగ్గించే ప్రయత్నం చేయరాదు. స్కూళ్లను పెంచి, సౌకర్యాలు కల్పించి, టీచర్లను పెంచడం ద్వారా మరింత పటిష్టంగా ప్రభుత్వ విద్య అమలయ్యేలా చూడాలి. ప్రభుత్వ అనాలోచిత చర్య కారణంగా చిన్నారులు, బాలికలు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉంది. విద్యారంగం అన్నది ఏ రాష్ట్రానికైనా ప్రాధాన్యరంగం కావాలి. ఏకోపాధ్యా స్కూళ్లను మరింతగా మెరుగు పరచి ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలి. దీంతో నిరుద్యోగ సమస్యా తీరవచ్చు. ఆర్థికంగా భారమైనా విద్యాయరంగానికి కేటాయింపులు పెంచి అనుత్పాదక రంగాలకు, ఉచితపథకాలకు కోతలు పెట్టాలి. అప్పుడే విద్యారంగం పటిష్టం కావడంతో పాటు..అక్షరాస్యతా ఉద్యమం ముందు సాగగలదు.

## వరిరైతుకు కలసిరాని కాలం

**అకాల వర్షాలకు తోడు..సర్కార్ నిర్లక్ష్యం**

**గుంటూరు,జూన్10(జై భీమ్ న్యూస్):**

వరి రైతుకు ఈ ఏడాది కాలం కలిసి రాలేదు. తెగుళ్లు, అధిక వర్షాలు, ఎలుకలు దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపాయి. మరోవైపు మద్దతు ధర లభించే పరిస్థితి కానరావడం లేదు. వర్షం.. తెగుళ్లు.. ఎలుకలు.. ఇలా ధాన్యం రైతును దెబ్బతీశాయి. ఆరుగాలం కష్టించి సాగు చేసినా ఆశించిన దిగుబడులు రాక అన్నదాత అల్లాడుతున్నాడు. సాగు కష్టాలను అధిగమించి పండించిన ధాన్యానికి మార్కెట్‌లో మద్దతు గిట్టుబాటు ధర లేకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఆర్‌బీకేలో ధాన్యం కోనుగోళ్లకు ఏర్పాట్లు చేసినా శాంపిల్స్ స్థాయిలోనే ఉన్నాయి.నిబంధనలు పరిశీలిస్తే ధాన్యం విక్రయించుకునే పరిస్థితి లేదని రైతులు చెబుతున్నారు. యంత్రాలతో నూర్పిళ్లు చేస్తున్నందున తేమ ఉంటుందన్నారు. అయితే 17 శాతం లోపే తేమ ఉండాలని మార్కెటింగ్ శాఖ షరతులు విధిస్తున్నది. దీనికి తోడు ట్రాన్స్‌ఫోర్టు ఖర్చులు, కాటా కూలి కలిపితే బస్తాకు వందకుపైగా ఖర్చు అవుతుందని రైతులు చెబుతున్నారు. షరతులు సడలించాలని, తేమను పరిగణనలోకి తీసుకోకుండా కోనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. బహిరంగ మార్కెట్‌లో కూడా మద్దతు ధర అమలయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. మరోవైపు ఎకరాకు 5 నుంచి 10 బస్తాల వరకు దిగుబడులు తగ్గాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. మరో వైపు మార్కెట్‌లో ధాన్యం ధర పతనమైంది. ఒకవైపు దిగుబడులు తగ్గడం.. మరోవైపు ధర పతనంతో రైతులు తీవ్రంగా నష్టపోతు న్నారు. ఆర్‌బీకేల ద్వారా రైతుల నుంచి ధాన్యం కోనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందే కాని క్షేత్రస్థాయిలో చర్యలు లేవు. సాగర్ ఆయకట్టు ప్రాంతంలో కొనుగోళ్లు ప్రారంభం కాకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ఏటా 30 నుంచి 40 బస్తాల వరకు దిగుబడులు ఉండేవని ఈ ఏడాది పది బస్తాల వరకు తగ్గిపోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరాకు రూ.30 వేల నుంచి 37 వేల వరకు సాగు వ్యయమైందని.. ఈ పరిస్థితుల్లో అప్పులే మిగిలాయని వాపోతున్నారు. ఆర్‌బీకేలలో ఇంకా పూర్తి స్థాయిలో కోనుగోలు చేయడంలేదు. ధాన్యం ఆరబెట్టి తీసుకెళ్లడం సాధ్యం కాదని అంటున్నారు.

# వ్యవసాయ విధానంలో లోపం

**సమగ్ర సాంకేతికతకు దూరం**

**అనుబంధరంగాలకు దక్కని ప్రోత్సాహం**

**న్యూఢిల్లీ,జూన్10(జై భీమ్ న్యూస్):**

కేంద్రం మద్దతు ధరలు ప్రకటించి..రైతుకు అండగా ఉన్నామని చెప్పడం...అయినా రైతుల పరిస్థితి మారడం లేదు. ఇటీవలే మద్దతు ధరలను కేంద్రం సవరించింది. వరి మొదలుకుని పలు పంటలకు మద్దతు ధరలను పెంచింది. అయితే వ్యవసాయ ముఖచిత్రం మారినా...ఆర్థికంగా రైతులు, దానిని నమ్ముకున్న ఇతర పనివాళ్లు బాగు పడడం లేదు. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. నూనెల ధరలు మండుతున్నా నూనెగింజల ఉత్పత్తిని ప్రోత్సహించడం లేదు. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూసారం తగ్గుతోంది. ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం ఉన్నా..లేకున్నా ఇబ్బడి ముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. అలాగే మన అసవరాలకు అనగుణంగా పంటల విధానం తీసుకుని రావాలి. పంటల విధానంలో మార్పులు రావాలని రైతులతో పాటు, శాస్త్రవేత్తలు, నిపుణులు కూడా కోరుకుంటున్నారు. నిజానికి కార్పోరేట్ లేదా ఇతర కంపెనీలకు మించిన ఆదాయాన్ని, ఉద్యోగ కల్పనను వ్యవసాయరంగమే కల్పిస్తోంది. వ్యవసాయానికి పెద్దపీట వేసివుంటే ఈ రంగం దేశ ఆర్థిక పురోగతిలో కీలకం కానుంది. అయినా ఈ విషయంలో ప్రభుత్వాలది నిర్లక్ష్య ధోరణి తప్ప మరోటి కాదు. నేటికీ పంటల విధానం, కొనుగోళ్ల విధానం సక్రమంగా అమలు కావడం లేదు. ధాన్యాగారాల్లో మగ్గుతున్న ధాన్యం దేశం దాటి పోవడం లేదు. వాటిని ఇతర దేశాలకు అమ్ముకునేలా విధానాలు అమలు కావడం లేదు. బహుళజాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. అనేక కంపెనీలకు ఇస్తున్న రాయితీల మాదిరి వ్యవసాయానికి కూడా రాయితీలు ఇచ్చి పంటల ఉత్పత్తిని సవాల్‌గా తీసుకుంటే దేశంలోని సగం దరిద్రం పోతుంది. ఈ క్రమంలో సేంద్రియ వ్యవసాయానికి చేయూతను ఇస్తే అంతర్జాతీయంగా మన పంటలకు డిమాండ్ కూడా పెరుగుతుంది. అలాగే దేశంలో ఉన్న వ్యవసాయ భూముల్లో ఎక్కడెక్కడ ఏ పంట పండుతుందో తెలుసుకుని.. అందుకు అనుగుణంగా పంటల విధానం తీసుకుని రావాలి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టి యువతను ప్రోత్సహించడం ద్వారా నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టవచ్చు. కానీ అలా జరగడం లేదు. సస్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన తరుణంలో వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారు. దేశీయంగా వ్యవసాయ పురోభివృద్ధికి పాటుపడడం లేదని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. అలా చేయడం వల్ల వ్యవసాయం రంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారగలదని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే మంచిది. తెలంగాణలో పండే జొన్న, మక్కజొన్న,సజ్జ పంటలకు సరైన ధరలు రావడం లేదు. రైతులను ఆదుకున్నామని చెబుతున్న ప్రభుత్వాలు..క్షేత్రస్థాయిలో రైతులు ధాన్యం కొనాటంలూ ఆందోళన చేస్తున్నా పట్టించుకోని దౌర్భాగ్యం నేటికీ కనిపిస్తోంది. రైతుల గురించి మాట్లాడుతున్న పాలకులు ధాన్యం కొనుగోళ్లలో వస్తున్న ఆందోళనలను పట్టించుకోవడం లేదు. ముందుగా వానాకాలం ... తరవాత యాసంగిలో ఏ ధాన్యం వేయాలో మండలాల వారీగా నిర్ణయించి.. రైతులకు సూచనలు చేయాలి. అవసరమైతే వారినిచైతన్యం చేయాలి.కానీ అందుకు భిన్నంగా ప్రభుత్వాలు వ్యయసాయ విధానాలను కొనసాగిస్తున్నారు. నిజానికి ధాన్యం కొనుగోలు అన్నది ఒక పంటకు ముందే నిర్ణయించాలి. ఏ పంట వేయాలో ముందే చెప్పాలి. కానీ అదేమీ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం మీద కేంద్రం...కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వాలు దుమ్మెత్తి పోసుకోవడం సరికాదు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఒకరి మీద ఒకరు నెపం నెట్టేసుకోవడం తప్ప ధాన్యం నిల్వలను కొనేందుకు నిర్దుష్ట ప్రణాళికతో ముందుకు రావడం లేదు.

## విద్యారంగ సమస్యలపై నిర్లక్ష్యం

**ఏటేటా పెరుగుతున్న సమస్యలు**

**కార్పోరేట్ స్కూళ్లకు మేలుచేసే చర్యలు**

**హైదరాబాద్,జూన్10(జై భీమ్ న్యూస్):**

పాఠశాల విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, కార్పొరేట్ విద్యా సంస్థల్లో అధిక ఫీజులు వసూలు చేసే పాఠశాలలపై చర్యలు చేపట్టాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి. ఏటేటా బంద్‌లు,ఆందోళనలు చేస్తూనే ఉన్నాయి. ప్రభుత్వం విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో విఫలమైందని, ఎంఈవో పోస్టులను భర్తీ చేయడం విస్మరించిందని అంటున్నారు. పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ చేయాలని, అభివృద్ధికి పాటుపడాలన్నారు. పాఠశాలల అధిక ఫీజుల దోపిడి అరికట్టాలన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు, ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పాఠశాల నిర్వాహణ వ్యవస్థను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం కార్పోరేట్, ప్రైవేటు విద్యాసంస్థలకు కొమ్ముకాసే రీతిలో వ్యవహరిస్తున్నదని మండిపడుతున్నాయి. ప్రభుత్వమే విద్యాసంస్థలను నిర్లక్ష్యం చేస్తున్నదని ఏబీవీపీ నేతలు ఆరోపించారు. విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే నాటికి ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాల పంపిణీ జరగడం లేదన్నారు. విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ జరగలేదన్నారు. ప్రభుత్వ పాఠశాలలోని సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. వసతుల లేమి సౌకర్యాల కరువుతో విద్యార్థులు సతమతమవుతున్న పట్టించుకునే వారే కరువయ్యారన్నారు. ఉపాధ్యాయుల కొరత నేటికి తీరలేదన్నారు. ప్రభుత్వం ఇకనైనా నిర్లక్ష్యపు ధోరణి విడనాడి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యావ్యవస్థ మెరుగుదలకు తక్షణమే చర్యలు చేపట్టనున్నారు. లేని పక్షంలో తమ ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు. మరోవైపు పాఠశాలలు పునఃప్రారంభం కాబోతున్నాయి. 12న పాఠశాలలు తెరచుకోనున్నాయి. ఇప్పటికే ప్రైవేట్ పాఠశాలల తెరుఉకున్నాయి. ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా సర్కారు బడుల్లో మెరుగైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఓ వైపు ప్రభుత్వం చెబుతోంది. మరో వైపు సర్కారు బడుల్లో సమస్యల పరిష్కారానికి పకడ్బందీ చర్యలు తీసుకోవడం లేదు. పాఠశాలలు తెరిచి మూడు వారాలు దాటినా పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్‌లు పూర్తి స్థాయిలో విద్యార్థులకు అందడంలేదు. ఏటా ఇదే తంతు కొనసాగు తోంది. దీంతో బోధనకు ఆటంకం కలుగుతోంది. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పాఠ్య పుస్త కాలను సమ కూర్చేవారు. పాఠశాలలు ప్రారంభం అయ్యాక హెచ్‌ఎంలు వాటిని తీసుకువెళ్లి విద్యార్థులకు అందించేవారు. కాగా ప్రస్తుతం పుస్తకాలు సగం వరకే రావడంతో వచ్చిన వాటిని అయా పాఠశాలలకు పంపిణీ చేస్తున్నారు. ఇవి కాక టాయ్‌లెట్‌లు మంచినీరు, కాంపౌండ్ వాల్ నిర్మాణాల వంటి సమస్యలు ఉండనే ఉన్నాయి. వీటిని గ్రామాల వారీగా గుర్తించ పరిష్కరించాల్సి ఉంది. అప్పుడే పాఠశాలలు బలోపేతం అవుతాయ.

## అధికారిక కార్యక్రమంగా కూటమి ఏడాది పాలన

**సుపరిపాలన- స్వర్ణాంధప్రదేశ్ పేరుతో వేడుకలు**

**12న వేడుకలకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ**

**అమరావతి,జూన్10(జై భీమ్ న్యూస్):**

కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగా సుపరిపాలన- స్వర్ణాంధ ప్రదేశ్ పేరుతో రాష్ట్ర స్థాయి వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 12న గురువారం సాయంత్రం ఈ వేడుకలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, అఖిలభారత సర్వీసు అధికారులతో కార్యక్రమం నిర్వహించనున్నారు. కార్యక్రమానికి తగిన ఏర్పాట్లు- చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయి.. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. దీనిపై కీలక ఉత్తర్వులు జారీ చేసింది ఏపీ సర్కార్.. రాష్ట్ర స్థాయి వేడుకగా కూటమి ఏడాది పాలన నిర్వహించాలని నిర్ణయించారు.. జూన్ 12వ తేదీన సాయంత్రం ఈ వేడుకలు నిర్వహించనున్నారు.. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఆల్ ఇండియా ఆఫీసర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని నిర్వహించాలని స్పష్టం చేసింది.. దీనికి సంబంధించిన తగిన ఏర్పాట్లు- చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది కూటమి సర్కార్.. 'సుపరిపాలన.. స్వర్ణాంధప్రదేశ్' పేరుతో రాష్ట్ర స్థాయి కార్యక్రమం నిర్వహించనున్నారు.. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు.. ఐఏఎస్ అధికారులు, ఐపీఎస్ అధికారులు పాల్గొంటారని ఉత్తర్వుల్లో పేర్కొంది. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసి జూన్ 12 నాటికి ఏడాది పూర్తి కానుంది. దీనిని ప్రభుత్వం ఒక వేడుకలా ఈ కార్యక్రమం నిర్వహించనుంది.. ఈ కార్యక్రమంలో సీఎం, డిప్యూటీ- సీఎం, మంత్రులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు పాల్గొంటారు.. ఎంపీలు.. కేంద్ర మంత్రులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.. ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి.. సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి ప్రత్యేకంగా ఈ సమావేశంలో వివరించనున్నారు.

## ఆషాఢ బోనాలకు దగ్గర పడుతున్న సమయం

**ముందస్తు ఏర్పట్లో అధికార గణం**



**హైదరాబాద్,జూన్10(జై భీమ్ న్యూస్):**

మరికొన్ని రోజుల్లో ఆషాడ మాసం రానుంది. ఈ నేపద్యంలో హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలూ బోనాల జాతరను జరుపుకునేందుకు రెడీ అవుతున్నాయి. ఈ నెల 26వ తేదీ నుంచి ఆషాడ మాసం ప్రారంభం కానుంది. అయితే మొదటి రోజే గురువారం రావడంతో జూన్ 26వ తేదీ నుంచే బోనాల సంబురాలు ప్రారంభం కానున్నాయి. జూన్ 26న ఆషాడం మాసం ప్రారంభం కానుంది. ఆరోజు గురువారం కనుక తొలి బోనం గోల్కొండ లోని అమ్మవారికి సమర్పించడంతో బోనాల సంబురాలు ప్రారంభం అవుతాయి. ఆషాఢ మాస బోనాల ఏర్పాట్ల గురించి ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు చేస్తోంది. అధికారులకు సూచనలు ఇస్తోంది. జంట నగరాల్లోని మొత్తం 28 ఆలయాల్లో ఆషాఢ బోనాల జాతర ఘనంగా జరపాలని చెప్పారు. భక్తులకు ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు రావొద్దని.. బోనాల పండగను జరపడం కోసం ఎక్కడ లోటు- లేకుండా ప్రభుత్వం బడ్జెట్ కేటాయించిందని.. ప్రభుత్వం నుంచి ఇప్పటికే రూ 20 కోట్ల మంజూరు చేశామని చెప్పారు. ఒకవేళ బోనాల ఏర్పాట్లకు ఈ డబ్బులు సరిపోలేదు ఇంకా కావాలంటే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి ఈ విషయాన్నీ తీసుకెళ్దామని.. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. భక్తులకు ఇబ్బందులు ఎక్కడా రానివ్వకుండా ఏర్పాట్లు- చేయాలనీ అధికారులకు సూచించారు. ఆషాఢ మాస బోనాలు సందర్భంగా అమ్మవారి ఆశీర్వాదం అందరి మీద ఉండాలని.. గతంలో ఏర్పాట్లు- చేసే సమయంలో జరిగిన సమస్యలను దృష్టిలో పెట్టుకుని.. మళ్ళీ జరగకుండా ఈ ఏడాది ముందస్తుగా భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఎ÷-లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేసుకుని ముందుకు వెళ్ళాలని మంత్రి కొండా సురేఖ సూచించారు. గోల్కొండ తర్వాత వరసగా బల్కంపేట, ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ బోనాలు ఉంటాయి. ఈ బోనాల సందర్భంలో విధులను నిర్వహించే అధికారులు.. ఉద్యోగంలా భావించకుండా.. ఒక సేవ చేస్తున్నామని భావించాలని చెప్పారు. ఎందుకంటే సాంస్కృతిక కార్యక్రమాలు దైవ చింతనతో జరగాలని అన్నారు. అదే విధంగా బోనాల జాతరలో విధులను నిర్వహించే పోలీస్ సిబ్బంది.. లా అండ్ ఆర్డర్ ఎక్కడ ఇబ్బందులు లేకుండా అన్ని రకాల శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

## శ్రీకాకుళంలో ఘోర రోడ్డు ప్రమాదం

**వాహనం ఢీకొని ముగ్గురు మృతి**

**శ్రీకాకుళం,జూన్10(జై భీమ్ న్యూస్):**

జాతీయరహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎత్తురాళ్లపాడు వద్ద కోటబొమ్మాళి-శ్రీకాకుళం మార్గంలో జాతీయరహదారిపై దూసుకొచ్చిన ఓ గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఓడిశాకు చెందిన కొందరు సింహాచలం వెళ్తుండగా.. కాలకృత్యాల కోసం ఎత్తురాళ్లపాడు వద్ద హైవేపై కారు నుంచి దిగిన ముగ్గురిని వాహనం ఢీకొట్టింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని.. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ముగ్గురిని వెంటనే చికిత్స కోసం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ ముగ్గురు మరణించారు. ఈఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# నకిలీ విత్తనాలు వారిని తహసిల్దార్ సమక్షంలో బైండోవర్





**ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ మడికొండ**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశానుసారం వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఉన్న రైతులకు వర్షాకాలం ప్రారంభం కావడం వలన నాణ్యమైన విత్తనాలు అందాలనే సదుద్దేశంతో నకిలీ విత్తనాల నియంత్రణ కోసం అన్ని విత్తనాలు అమ్మే కేంద్రాలలో పోలీస్, ఇతర శాఖలతో కలిసి తనిఖీలు చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా గతంలో వరంగల్, పరిసర ప్రాంతాల్లో నకిలీ విత్తనాలు అమ్మిన నేరస్థుల వివరాలు సేకరించి భవిష్యత్తులో మళ్ళీ వారు నకిలీ విత్తనాలు అమ్మకూడదనే ముందస్తు చర్యలలో భాగంగా మడికొండ పోలీస్ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో అరెస్ట్ అయినా వ్యక్తులను గుర్తించి నిన్న 5గురిని మంగళవారం రోజున 8మందిని మొత్తం 13 మందిని స్థానిక తహసీల్దార్ కాజీపేట్ వద్ద బైండోవర్ చేయడం జరిగింది. వీరిలో కొందరూ బల్లార్ష మహారాష్ట్ర, గుంటూరు, మహబూబ్ నగర్, మంచిర్యాల, హైదరాబాద్, కొందరు వేరే ప్రాంతాల వారు కూడా ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక రైతులు, యువత పోలీస్ వారు నిస్వార్థంగా అంకిత భావంతో చేసిన పని పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్లయితే పోలీస్ వారికి సమాచారం అందించగలరని ఇన్స్పెక్టర్ తెలిపారు.

# పొలిటికల్ సైన్సు విభాగంలో ప్రసంగిస్తున్న వైస్ ఛాన్సలర్




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

పరిశోధన ఒక ఆయుధం అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే ప్రతాప్ రెడ్డి అన్నారు. యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య ఆధ్వర్యంలో గత వారం రోజుల నుండి జరుగుతున్న పరిశోధక విద్యార్థుల అవగాహన తరగతుల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజనీతి శాస్త్రంతో పాటు వివిధ సామాజిక శాస్త్రాలకు సంబంధించిన పరిశోధక విద్యార్థులు గత వారం రోజుల నుంచి ఇక్కడ జరుగుతున్న అవగాహన తరగతులను సద్వినియోగం చేసుకోవడం హర్షనీయమని తెలియజేశారు. అదే క్రమంలో ఆధునిక సమాజంలో ఒక సమస్య పరిష్కరించాలంటే పరిశోధక విద్యార్థి పరిశోధన తోనే సాధ్యమవుతుందని, భావితరాలకు ఈ సామాజిక శాస్త్రాల పరిశోధన ఎంతో ముఖ్యమైనదని, పరిశోధన కోసం ఎలాంటి ఇబ్బంది లేకుండా తగిన బడ్జెట్ గాని సంబంధిత పుస్తకాలు అందుబాటులో ఉంచడానికి సహాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు, పరిశోధక విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా అది పరిశోధన పరంగా, విద్య పరంగా వాటిని పరిష్కరించే మార్గంలో నేను ముందుంటాను అని అన్నారు, ఎలాంటి సమస్య ఉన్న నాకు డైరెక్ట్ గా వచ్చి చెప్పుకోండి అని విద్యార్థులకు మనోధైర్యం కల్పించారు. సామాజిక శాస్త్రాలు సమాజ అభివృద్ధికి కీలకంగా పనిచేస్తాయి కాబట్టి కాకతీయ యూనివర్సిటీలో సామాజిక శాస్త్రాల అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ అవగాహన తరగతులకు ప్రధాన వక్తగా హాజరైన విశ్రాంత అర్థ శాస్త్ర విభాగ ఆచార్యులు ఆచార్య ఎన్ విజయ కీలక ఉపన్యాసం చేస్తూ విద్యార్థులు ఈ ఆధునిక సమాచార యుగంలో, మానవుడు సేకరిస్తున్న సమాచారం పరిమితులు లేనిది అని అన్నారు. అయితే, సమాచారాన్ని గణనీయంగా ఉపయోగించేందుకు రెండు ముఖ్యమైన పద్ధతులు మనకు సహకరిస్తున్నాయి ౹ అవి కంటెంట్ అనాలిసిస్ (కంటెంట్ ఎనాలిసిస్), డేటా ప్రదర్శన (డేటా ప్రెసెంటేషన్). ఇవి పరిశోధన, విద్య, మాధ్యమం, వ్యాపారం వంటి రంగాల్లో ముఖ్యమైన సాధనాలుగా వెలుగొందుతున్నాయి. కంటెంట్ అనాలిసిస్ అనేది సమాచారంలో దాగి ఉన్న భావాలను, ధోరణులను, లక్ష్యాలను గుర్తించి విశ్లేషించే శాస్త్రీయమైన విధానం. ఇది ముఖ్యంగా పాఠ్యాలు, ప్రసంగాలు, దృశ్యాలు, వార్తలు, సోషల్ మీడియా పబ్లికేషన్లు వంటి కమ్యూనికేషన్ కంటెంట్‌పై వర్తించుతుంది. ఈ ప్రక్రియ ద్వారా అనేక అంశాలను విశ్లేషించవచ్చు ౹ ఉదాహరణకు, రాజకీయ నాయకుల ప్రసంగాల్లో ఎక్కువగా వినిపించే పదాలు ఏవి? లేదా ఒక చలనచిత్రంలో మహిళల పాత్ర ఎలా చూపబడింది? ౹ ఇవన్నీ కంటెంట్ అనాలిసిస్ ద్వారా తెలుసుకోవచ్చు. ఇది రెండు పద్ధతులలో ఉంటుంది. మాత్రాత్మక విశ్లేషణ (క్వాంటిటేటివ్), గుణాత్మక విశ్లేషణ (క్వాలిటేటివ్). ఒకవైపు సంఖ్యల ఆధారంగా పదాల లెక్కింపులు ఉంటే, మరోవైపు అర్థవంతమైన భావాల విశ్లేషణ ఉంటుంది. ఇక డేటా ప్రదర్శన అనేది సేకరించిన గణాంకాలను లేదా సమాచారం చూపించేందుకు ఉపయోగించే పద్ధతి. ఇది డేటాను అర్థవంతంగా, స్పష్టంగా ప్రజెంట్ చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. వర్ణనాత్మక రూపంలో, పట్టికల ద్వారా లేదా గ్రాఫిక్స్ రూపంలో ౹ ఈ మూడు ప్రధాన విధానాలలో డేటాను ప్రజెంట్ చేయవచ్చు అన్నారు. అదే డేటాను మాటల ద్వారా వివరించాలంటే కాలం, శ్రమ రెండూ ఎక్కువగా పడతాయి. అందుకే డేటా ప్రదర్శన ద్వారా దృశ్య ప్రాతినిధ్యం కలిగిన సమాచారం అందించడం ద్వారా తక్షణ అవగాహన సాధ్యం అవుతుంది. ఈ రెండు పద్ధతులు పరిశోధనలకు సూత్రధారాలుగా పనిచేస్తాయి. కంటెంట్ అనాలిసిస్ ద్వారా సమాచారంలోని లోతైన భావాలను తెలుసుకోవచ్చు. డేటా ప్రదర్శన ద్వారా అవి ఇతరులకు స్పష్టంగా వివరించవచ్చు. ఉదాహరణకు, ఒక న్యూస్ చానెల్‌లో రాజకీయ వార్తల కవరేజ్‌ను కంటెంట్ అనాలిసిస్ ద్వారా విశ్లేషిస్తే, ఏ పార్టీకి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారో అర్థమవుతుంది. అదే విషయాన్ని గ్రాఫ్ రూపంలో ప్రజెంట్ చేస్తే, ప్రతి ఒక్కరికీ తేలికగా అర్థమయ్యేలా ఉంటుంది. ఈ సాంకేతికతలు విద్యార్థులకు, అధ్యాపకులకు, శాస్త్రవేత్తలకు, పాలకులకు, వ్యాపారవేత్తలకు ఒక గొప్ప సహాయ సాధనాలుగా మారుతున్నాయి. అవి సమాచారాన్ని విశ్లేషించడమే కాదు, దాన్ని పంచుకునే కళను కూడా నేర్పిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, సోషల్ సైన్సెస్ విభాగ డీన్, యూనివర్సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్, రాజనీతి శాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ వడ్లకొండ సత్యనారాయణ, డాక్టర్ వాడపల్లి నాగరాజు రాజనీతి శాస్త్ర, ఇతర సామాజిక శాస్త్రాలకు సంబంధించిన పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు, పురుగు మందులపై విక్రయాలపై సమాచారం ఇవ్వండి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తున్నట్లుగా సమాచారం అందింతే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. వానాకాలం సాగు ప్రారంభమవుతున్న వేళను దృష్టిలో వుంచుకోని రైతన్న నకిలీ విత్తనాల బారీన పడకుండా ముందస్తు చర్యలకై వరంగల్ కమిషనరేట్ పోలీసులు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా వరంగల్ కమిషనరేట్ పోలీసులు రూపొందించిన ప్రచార పోస్టర్లను మంగళవారం పోలీస్ కమిషనర్ అధికారులతో కలసి ఆవిష్కరించారు. ఈ నకిలీ విత్తనాల నియంత్రణకై వరంగల్ పోలీస్ కమిషనర్ ఓ ప్రకటన చేస్తూ ఎవరైన వ్యాపారస్థులు, సంస్థలు, వ్యక్తులు రైతన్నను మోసం చేస్తూ నకిలీ విత్తనాలను, పురుగు మందులు విక్రయిస్తుతే పిడి యాక్ట్ క్రింద కేసు నమోదు చేయడం జరుగుతుందని. నకిలీ విత్తనాలను విక్రయాలను నియంత్రియించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరిగిందని. ఇప్పటికే వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం ఒక కోటి 23 లక్షల విలువ నకిలీ పురుగు మందులు, విత్తనాలతో పాటు పెద్ద ఎత్తున గడ్డి మందును స్వాధీనం చేసుకోవడంతో పాటు 14మంది నిందితులను అరెస్ట్ చేసి జైలుకు తరలించడం జరిగిందని. ఇకపై ఎవరైనా నకిలీ విత్తనాలు, పురుగు మందులు




విక్రయిస్తున్నట్లు సమాచారం అందితే తక్షణమే స్థానిక పోలీసులకుగాని లేదా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఫోన్ నంబర్ 7799848333 ఫోన్ నంబరకు సమాచారం అందించాలని. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా వుంచబడుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, ఏసీపీలు జితేందర్ రెడ్డి, డేవిడ్ రాజు, ఇన్స్ స్పెక్టర్ విశ్వేశ్వర్ పాల్గొన్నారు.

# పదోన్నతులతోపాటు బాధ్యతలు కూడా పెరుగుతాయి

**వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్**



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

పోలీస్ అధికారులకు పదోన్నతులతో పాటు బాధ్యతలు పెరుగుతాయని వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. కాజీపేట పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న శివ కృష్ణ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ సోమవారం సీపీని మర్యాదపూర్వకంగా కలిసి మొక్క అందజేశారు. అనంతరం ఇన్‌స్పెక్టర్ భుజాలపై సీపీ చేతుల మీదుగా నక్షత్రాన్ని అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు.

# సీపీని మర్యాదపూర్వకంగా కలిసిన మిల్స్ కాలనీ ఇన్స్ స్పెక్టర్ బొల్లం రమేష్



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధి మిల్స్ కాలనీ నూతన ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన బొల్లం రమేశ్ వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్‌ను కలిసి మొక్క అందజేశారు. పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ఠ పెంచేలా విధులు నిర్వహించి, ప్రజల మన్ననలు పొందాలని సీఐకి సీపీ సూచించారు.

# పెద్దమ్మ తల్లి దేవాలయానికి విరాళం అందజేత



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

సంగెం మండలంలోని చింతలపల్లి(స్టేషన్) గ్రామంలో నూతనంగా నిర్మాణం చేసిన శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి కొండా దంపతుల ఆదేశాల మేరకు బొల్లం శివ వారీ కుటుంబ సభ్యులు దేవాలయ నిర్మాణానికి తమ వంతుగా రూ. 25,116/-( ఇరవై ఐదు వేల ఒక్క వంద పదహారు రూపాయలను) విరాళంగా అందజేయడం జరిగింది.

# సైకిళ్లపై గ్రామ సందర్శన చేసిన వంగర పోలీసులు

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వినూత్న రీతిలో ఆలోచించిన వంగర ఎస్సై దివ్య తన సిబ్బందితో కలిసి సైకిళ్లపై పెట్రోలింగ్ నిర్వహించింది. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని 6 గ్రామాలలో వంగర పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించడంతో గ్రామస్తులతో కొద్దిసేపు ముచ్చటించి గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సైకిళ్లపై తమ గ్రామాలకు వచ్చిన పోలీసులను చూసిన గ్రామస్తులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.



# పింగిళి మహిళా కళాశాలలో బిబిఏ రిటైల్ ఆపరేషన్ విద్యార్థుల ఆన్ ది జాబ్ ట్రైనింగ్ నియామకాలు





**ప్రొఫెసర్ బి చంద్రమౌళి**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) హనుమకొండలో కామర్స్ అండ్ వ్యాపార నిర్వహణ శాస్త్ర విభాగం, ఎంట్రప్రెన్యూర్ డెవలప్మెంట్ సెల్, రిటైల్ అసోసియేషన్, స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (రాసి) వారి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం రోజున ప్రముఖ కార్పోరేట్ సంస్థలు రిలయన్స్, మెడిప్లస్, దర్పన్, మంగళ గౌరీ సంస్థలలో 2025-2026 విద్యా సంవత్సరానికి గాను ఆన్ ది జాబ్ ట్రైనింగ్ నియామకాల సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి చంద్రమౌళి అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రముఖ బహుళ జాతి సంస్థలైన రిలయన్స్ సంస్థలో 9 మంది, మెడిప్లస్ సంస్థలో 9 మంది, దర్పన్, మంగళ గౌరీ సంస్థలలో 11 మంది విద్యార్థిని విద్యార్థులకు హైదరాబాదులో నిర్వహించబోయే సంవత్సరకాల శిక్షణ కార్యక్రమానికి బిబిఏ విద్యార్థినిలు నియమితులు కావటం కళాశాలకు గర్వకారణమని తెలిపారు. ప్రిన్సిపాల్ నియమితులైన విద్యార్థినులను అభినందిస్తూ, వీరిని స్ఫూర్తిగా తీసుకొని మిగిలిన విద్యార్థినులు విజయవంతం అవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమ ముఖ్యఅతిథి రాసి మేనేజర్ చందా వడ్డే మాట్లాడుతూ శిక్షణ అనంతరం నియమితులైన విద్యార్థినిలు కళాశాలకు, తమ తమ తల్లిదండ్రులకు పేరు తెచ్చే విధంగా విధులను నిర్వర్తించవలసి ఉంటుందని తెలిపారు. రిలయన్స్ సంస్థ మేనేజర్ చల్లారావు, మెడ్ ప్లస్ సంస్థ మేనేజర్ శైలేష్, మంగళ గౌరీ సంస్థ మేనేజర్ మురళి, దర్పన్ సంస్థ మేనేజర్ రేష్మ, పింగిళి కళాశాల విద్యార్థినిలు మరే ఇతర కార్పొరేట్ సంస్థలకు తీసిపోని విధంగా అత్యున్నత స్థాయిలో తమ యొక్క ప్రతిభను కనబరిచి నియమితులు కావడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి డా. ఏ. సారంగపాణి మాట్లాడుతూ బిబి ఏ కోర్సులో భాగంగా ప్రతి విద్యార్థికి శిక్షణ, నియామక ప్రక్రియ ప్రతి సంవత్సరం కొనసాగుతుందని దీనికి అనుగుణంగా విద్యార్థినిలు తమ తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిబి ఏ కోర్స్ ఇంచార్జ్ డాక్టర్ సుమలత, ఎంట్ర ప్రెన్యూర్ డెవలప్మెంట్ సెల్ ఇంచార్జ్ డాక్టర్ రాజు, అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ రాజిరెడ్డి, సురేష్, సమత, హేమలత తదితర కామర్స్ అధ్యాపకులు, భోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సైదాపూర్ పోలీస్ స్టేషన్లో ఎస్సై భార్గవ్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

**చట్టం ఎవరికైనా సమానమే**

**మహేందర్ కుటుంబానికి ప్రాణహాని ఉంది వారికీ ఏమైనా జరిగితే ఎస్సై భార్గవ్ దే పూర్తి బాధ్యత**

**తిప్పారపు సంపత్ టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జ్**




**కరీంనగర్ జిల్లా (హుజరాబాద్) జై భీమ్ న్యూస్**

హుజూరాబాద్ పట్టణంలో గల ప్రెస్ క్లబ్ విలేకరుల సమావేశంలో తిప్పారపు సంపత్ టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి మాట్లాడుతూ గత నెల రోజుల కిందట దళితుడైన బత్తుల మహేందర్ ను ట్రైనింగ్ ఎస్సై భార్గవ్, ఇద్దరు కానిస్టేబుల్స్ ఆకాష్ రెడ్డి, అజయ్ ల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడంలో దళిత సమాజం విజయంగా భవిస్తున్నాము అంబేద్కర్ రాసిన రాజ్యాంగంపై చట్టం పై గౌరవంతో పోరాడాము ఆ పోరాట ఫలితమే ట్రైనింగ్ ఎస్సై భార్గవ్ కానిస్టేబుల్స్ పై కేసు నమోదు చేయడం జరిగింది పోలీసులపై ప్రజలకు నమ్మకం ఉండాలంటే పోలీస్ అధికారులు తప్పులు చేస్తే చూస్తూ ఊరుకోవద్దని తప్పకుండా చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అలాంటప్పుడే పోలీసులపై గౌరవం ఉంటుందని లేకుంటే పోలీస్ వ్యవస్థ పైనే నమ్మకం పోతుందని ఈ సందర్భంగా స్పష్టం చేస్తున్నాము. పోలీసు అధికారులు ఇప్పటికైనా అన్యాయాన్ని గుర్తించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినందుకు వారికి ప్రజల్లో గౌరవం పెరిగిందని తెలియజేస్తున్నాం. మా బడుగు బలహీన వర్గాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఎక్కడ అన్యాయం జరిగిన తప్పకుండా వారి పక్షాన పోరాడుతామని మా జాతులకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోమని తప్పకుండా రాజ్యాంగం పరిధిలో పోరాటాలు కొనసాగిస్తామని తెలియజేస్తున్నాం ఎస్సై భార్గవ్ ను కానిస్టేబుల్స్ ను వెంటనే సస్పెండ్ చేస్తూ అరెస్టు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం ఈ విలేకరుల సమావేశంలో బాధితుడు బత్తుల మహేందర్, బాధితుడి తల్లి బత్తుల శంకరమ్మ, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రామచంద్రం మాదిగ, టిపిసిసి లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ న్యాయవాది జీడి రవితేజ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు తునికి వసంత్ మాదిగ, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు చల్లూరి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# ఏనుగులగడ్డ ప్రయాణికుల కల సాకారం చేసిన మంత్రి సురేఖమ్మ

**బస్టాండ్ లేక ఇబ్బందులు పడుతున్న ప్రయాణికుల కష్టాలపై స్పందించిన మంత్రి సురేఖ**

**సమస్యను సంబంధిత మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి..**

**సురేఖమ్మ విజ్ఞప్తికి రూ. 50 లక్షలు కేటాయించి...**

**తక్షణమే ఏర్పాట్లు చేయాలని అధికారులకు పొన్నం ఆదేశం**

**హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు.... మంత్రి సురేఖకు కృతజ్ఞతలు**




**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

హనుమకొండ చౌరస్తాకు కూతవేటు దూరంలో ఉన్న ఏనుగులగడ్డ ప్రాంతంలో ఆర్టీసీ బస్టాండ్ లేకపోవడంతో ఎండలో నిలబడి వేచిచూస్తున్న ప్రయాణికుల దీర్ఘకాలిక కలను రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ సాకారం చేశారు. ఏనుగులగడ్డలో ఆర్టీసీ బస్సు షెల్టర్ లేక పోవడంతో అక్కడ నుంచి వివిధ ప్రదేశాలకు వెళ్లే ప్రయాణికులకు నిలువ నీడ కరువైందని... ఎండకు ఎండుతూ... వానకు తడుస్తూ రోడ్లపైనే వారు బస్సుల కోసం గంటల తరబడి పడిగాపులు కాయల్సి వస్తుందని స్థానికంగా ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనాన్ని కొందరు మంత్రి దృష్టికి తీసుకురాగా... ఈ విషయంపై మంత్రి సురేఖమ్మ వెంటనే స్పందించారు. హనుమకొండ బస్టాండ్ నుంచి బయలుదేరే పరకాల, ములుగు, నర్సంపేట, ఖమ్మంతో పాటు వివిధ జిల్లాల వైపుగా ప్రయాణం కొనసాగించే ఆర్టీసీ బస్సులు ఏనుగులగడ్డ బస్టాప్ నుంచి నిత్యం పదుల సంఖ్యలో వెళ్తుంటాయని, గతంలో ఈ ప్రాంతంలో ఒక ఆర్టీసీ బస్సు షెల్టర్ ఉండేదని... కానీ కాలక్రమేణ బస్సు షెల్టర్ కనుమరుగు కావడంతో ఇక్కడ నుంచి వివిధ ప్రదేశాలకు వెళ్లాల్సిన ప్రయాణికులకు నిలువ నీడలేకపోవడంతో పాటు కనీసం కూర్చునే వసతి లేక నానా ఇబ్బందులు పడుతున్నారని... పెద్ద సంఖ్యలో ప్రజలు దుకాణాల ముందు ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ రోడ్డు పైనే బస్సుల కోసం గంటల తరబడి నిరీక్షిస్తున్నారని... సంబంధిత శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఈ విషయాలను సుదర్ఘీంగా వివరిస్తూ ప్రత్యేకంగా లేఖ రాశారు. మంత్రి సురేఖ అభ్యర్థన లేఖకు ఆయన వెంటనే స్పందించి, ఏనుగులగడ్డ లోతక్షణమే బస్టాండ్ నిర్మించేందుకు కావాల్సిన నిధులు 50 లక్షలు కేటాయించి... తగిన ఏర్పాట్లు చూడాలంటూ ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ వ్యాఖ్యానిస్తూ... తమ ప్రాంత ప్రజలు, ప్రయాణికుల సమస్యలపై స్పందించినందుకు తన సహచర మంత్రి పొన్నం ప్రభాకరుకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. కాగా, తమ దీర్ఘకాలిక సమస్యను పరిష్కారం దిశగా కృషి చేసినందుకు మంత్రి సురేఖకు స్థానికులు, ప్రయాణికులు హర్షం వ్యక్తం కృతజ్ఞతలు తెలిపారు. తమ సమస్య పరిష్కారం కావడం పట్ల వారంతా హర్షం వ్యక్తం చేశారు.

# ఈవీఎం స్ట్రాంగ్ రూములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య






**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో పటిష్ట భద్రత పర్యవేక్షణలో ఉన్న ఈవీఎం స్ట్రాంగ్ రూములను గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డితో కలిసి మంగళవారం తనిఖీ నిర్వహించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా స్ట్రాంగ్ రూములలో భద్రపరచిన ఈవీఎంలను రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వాటి వివరాలు, రికార్డుల నిర్వహణ గురించి ఎన్నికల విభాగం అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల విభాగం అధికారులు ప్రసాదరావు, ఇతర అధికారులతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇవి శ్రీనివాసరావు, రజనీకాంత్, శ్యాంసుందర్, లక్ష్మణ్, ఎండి. నేహాల్, సయ్యద్ ఫైజుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**మండలాల్లో జరుగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ, వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై ఆర్డీవోలు, తహసీల్దార్లతో సమీక్ష**




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆర్డీవోలు, తహసీల్దార్లను ఆదేశించారు. హనుమకొండ జిల్లాలోని మండలాల్లో జరుగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ, వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై ఆర్డీవోలు, తహసీల్దార్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రతి దరఖాస్తు ను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. అప్లికేషన్లను భూభారతి పోర్టల్ లో ఆన్లైన్ చేయాలన్నారు. వచ్చిన సాదా బైనామా అప్లికేషన్లను విచారించి సిద్ధంగా ఉంచాలన్నారు. భూభారతి సదస్సులలో వచ్చిన అప్లికేషన్లను పరిష్కరించే చర్యల్లో భాగంగా తగినంత సిబ్బందిని కేటాయించాలన్నారు. ప్రతి అప్లికేషన్ను భద్రంగా భద్రపరచాలన్నారు. అప్లికేషన్ తో పాటు దరఖాస్తుదారులు సమర్పించిన ఆధారాలను సరిచూసుకొని పరిష్కారానికి తదుపరి చర్యల నిమిత్తం పంపించాలన్నారు. వచ్చిన దరఖాస్తులలో కేటగిరీలుగా విభజించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి, భూమి కొలతలు శాఖ ఏడీ శ్రీనివాసులు, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆరుగురు ఇన్స్పెక్టర్ల బదిలీ

**పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**



ORDER

Sub : Warangal Police Commissionerate - Transfers and postings of certain Inspectors of Police of Warangal Police Commissionerate - Orders - Issued- Reg.

Ref : PEB C.No.05/A1-PEB/2025, dt.10-06-2025 of Commissioner of Police, Warangal.

*****

In pursuance of the orders issued vide reference cited above, the followin[g] Inspectors of Police of Warangal Police Commissionearte are transferred and posted to th[e] places noted against them on administrative grounds with immediate effect.

| Sl. No. | Name of the Inspector of Police S/Sri | Present place of working | Now Posted to |
|---|---|---|---|
| 1 | M.Ranjith Kumar | Task force, Warangal | SHO, Subedari PS vice Sr[i] P.Satyanarayana Redd[y] Inpsr transferred out |
| 2 | P.Satyanarayana Reddy | SHO, Subedari PS | Task Force, Warangal in th[e] existing vacancy |
| 3 | M.Shiva Kumar | CCS, Warangal | SHO, Hanamkonda PS, vic[e] Sri Y.Sateesh, Insp[r] transferred out. |
| 4 | Y.Sateesh | SHO, Hanamkonda PS | CSB, Warangal in th[e] existing vacancy |
| 5 | J.Suresh | CSB, Warangal | SHO, Enumamula PS, vic[e] Sri A.Raghavender, Insp[r] transferred out |
| 6 | A.Raghavender | SHO, Enumamula PS | CCS, Warangal in th[e] existing vacancy |

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆరుగురు ఇన్స్ స్పెక్టర్లను బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎం రంజిత్ కుమార్ టాస్క్ ఫోర్స్ నుండి సుబెదారి, పి సత్యనారాయణ రెడ్డి సుబేదారి ఇన్స్పెక్టర్ టాస్క్ ఫోర్స్ కి, ఎం శివకుమార్ సిసిఎస్ వరంగల్ నుండి పోలీస్ స్టేషన్ కి, వై సతీష్ హనుమకొండ పోలీస్ స్టేషన్ నుండి సి ఎస్ బి వరంగల్, జె సురేష్ సిఎస్బి వరంగల్ నుండి ఎనుమాముల ఇన్స్పెక్టర్ గా, ఏ రాఘవేందర్ ఏనుమముల పోలీస్ స్టేషన్ నుండి సిసిఎస్ వరంగల్ బదిలీ చేయడం జరిగింది.

# వరంగల్‌లో బండి కుమారస్వామి భూకబ్జా ఆగడాలు చెలరేగుతున్న వైనం

**కబ్జాదారులపై ప్రభుత్వం కఠిన శిక్షలు విధించాలి**
**బీఎస్పీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను అనిల్ కుమార్ డిమాండ్**



**జై భీమ్, జూన్ 10 వరంగల్**

వరంగల్ కరీంబాదులో పోలేపాక మల్లేశం తండ్రి పేరు కొమురయ్యకు కిళా వరంగల్ మండల్ ఉర్సు శివారు లో సర్వేనెంబర్ 286/ ఏ, 287, 288, 289,/ ఈ 1 లో గల సుమారు 6 ఎకరాల 20 గుంటల భూమి కలదు ఇట్టి భూమి నుండి 5 ఎకరాల భూమిని బండి కుమార స్వామి రియల్ ఎస్టేట్ బ్రోకర్ ద్వారా స్వామి తాళ్ల పద్మావతి కళాశాల యజమాని అయినా తాళ్ల మల్లేశం కు విక్రయించడం జరిగింది ఇంకా మిగులు భూమి 1, ఎకరం 20, గుంటలు భూమి బండి కుమారస్వామి తాళ్ల మల్లేశం పులి రంజిత్ రెడ్డి అను వ్యక్తులు కబ్జా కబ్జా చేసి ప్రహరి గోడ నిర్మిస్తున్నారు అనే విషయం తెలుసుకున్న పోలేపాక కుమార్ స్వామి తాళ్ల పద్మావతి కాలేజ్ దగ్గరికి వెళ్లి మా భూమిలో ప్రహరీ గోడ ఎలా నిర్మిస్తారు అంటూ మాట్లాడటంతో బండి కుమార్ స్వామి అరే మాది గోడ నీ బతుకెంత నీకు ఇక్కడ భూమి ఎక్కడిది మీరు అమ్మినారు అంటూ నానా అసభ్య పదాల మాటలతో తిట్టడం జరిగింది ఇంకా ఎప్పుడైనా ఈ భూమి మీదకి వస్తే నిన్ను చంపి ఇక్కడనే పాతివేస్తామంటూ రంజిత్ రెడ్డి బండి కుమారస్వామి తాళ్ల మల్లేశం బెదిరించారు బండి కుమారస్వామి తాళ్ల మల్లేశం రంజిత్ రెడ్డి అన్న మాటలకు పోలేపాక కుమార్ స్వామి భయభ్రాంతులకు గురై తాళ్ల పద్మావతి కాలేజ్ మెయిన్ రోడ్డు దగ్గర ఒంటిమీద పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు పోలేపాక కుమారస్వామిని వరంగల్ ఎంజీఎం లో అడ్మిట్ చేశారు కుమారస్వామి 78 శాతం కాలిన గాయాలతో ప్రాణపాయస్థితిలో ఉన్నాడు కుటుంబ సభ్యులు వరంగల్ మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ లో బండి కుమారస్వామి తాళ్ల మల్లేశం రంజిత్ రెడ్డి మీద కంప్లైంట్ ఇవ్వగా ఒక్కొక్కటిగా బయటకు వస్తున్న బండి కుమారస్వామి బాధితులు. సోమవారం జరిగిన పెట్రోల్ సంఘటనతో బయటకు వస్తున్న బండి భూ బాధితులు. మిల్స్ కాలని పోలీస్ స్టేషన్ లో పెరుగుతున్న పిర్యాదుల సంఖ్య గతంలో ఏకంగా బండి కుమారస్వామి పేరిట బాధితుల సంఘం ఏర్పాటు ఒకే వ్యక్తిపై మిల్స్ కాలని పోలీసు స్టేషన్ లో 30 కి పైగా కేసులు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి బండి పయనం ఇలాంటి భూకబ్జాదారులను రాజకీయ పార్టీలలో ఇలా చేర్చుకుంటారు ఇలాంటి కబ్జాదారులను ప్రభుత్వం వెంటనే స్పందించి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ డిమాండ్ చేస్తున్నారు.

# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ట్రైన్ ఐఏఎస్‌లు






**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని తెలంగాణ దర్శన్ కార్యక్రమంలో భాగంగా 2024 ట్రెయినీ ఐఏఎస్ లు సౌరభ్ శర్మ, కుమారి సలోనిఛబ్రాలు సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన ట్రెయినీ ఐఏఎస్ లకు ఆలయ అధికారులు, అర్చకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింజేశారు. పూజానంతరం ఆలయ సపనమండపంలో మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. అర్చకులు వారికి ఆలయ స్థలపురాణం వివరించారు.

## జాతీయ మహిళా కమిషన్ చొరవ అభినందనీయం

అమరావతి : సాక్షి ఛానల్ చర్చలో అమరావతి మహిళలను ఉద్దేశించి జర్నలిస్ట్ కృష్ణంరాజు చేసిన అనుచిత వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నది. అమరావతిని వేశ్యల నగరంగా కృష్ణంరాజు అభివర్ణించారు. దీంతో ఆంధ్రప్రదేశ్‌లో ఆగ్రహ జ్వాలలు రేకెత్తాయి. సాక్షి ఛానెల్‌పై, జర్నలిస్ట్ కృష్ణంరాజుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాగా, కృష్ణంరాజు చేసిన అసభ్యకర వ్యాఖ్యలను జాతీయ మహిళా కమిషన్ సుమోటోగా తీసుకుంది. మహిళా కమిషన్ చొరవను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అభినందించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓట్వీట్ చేశారు. అమరావతి మహిళా రైతులను వేశ్యలగా అభివర్ణించడం సిగ్గుచేటు-మాత్రమే కాదు.. నేరం కూడా. ఈ ఘటనపై జాతీయ మహిళా కమిషన్ సత్వరమే స్పందించి వేగంగా చర్య తీసుకోవడం ద్వారా అలాంటి వ్యాఖ్యలను ఉపేక్షించేది లేదనే బలమైన సందేశం ఇచ్చింది. మేమంతా అమరావతి మహిళా రైతుల వెనుక ఉన్నాం. వారికి సత్వరమే న్యాయం జరగాలి అన్నారు.

# జిల్లావ్యాప్తంగా డీసీసీ చీఫ్ పుట్టినరోజు వేడుకలు

**నగరంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు**

**కరీంనగర్ జిల్లా జై భీమ్ న్యూస్**

కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదినం సందర్భంగా జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కటింగ్ చేయడంతో పాటు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అనాథలు వికలాంగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ లాంటి పలు సమాజ సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఎస్సీ సెల్ నాయకులు అస్తపురం రమేష్ ఆధ్వర్యంలో శాతవాహన యూనివర్సిటీ వద్ద కేక్ కటింగ్ చేయడం జరిగింది. జిల్లా కాంగ్రెస్ ఎస్టి సెల్ ఆధ్వర్యంలో చింతకుంట శాంతినగర్ స్టేజి వద్ద కేక్ కటింగ్ చేయడం జరిగింది జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు వెన్నం రజిత రెడ్డి ఆధ్వర్యంలో మార్కెట్ రోడ్డు లోని వెంకటేశ్వర టెంపుల్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, ఆల్ ఫోర్ సంస్థల చైర్మన్ ఎమ్మెల్సీ అభ్యర్థి వి నరేందర్ రెడ్డి తో పాటు పలువురు నేతలు హాజరైనారు. జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో కోర్టు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమానికి సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, పీసీసీ ఎస్సీ సెల్ కన్వీనర్ వెన్న రాజ మల్లయ్య తో పాటు పలువురు నాయకులు హాజరై కేక్ కటింగ్ చేయడం జరిగింది. నగర కాంగ్రెస్ అధికార ప్రతినిధి బాలబద్రి శంకర్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేసిం కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఎస్.సి. సెల్ కాంగ్రెస్ నేత తంగేళ్ల కిరణ్ ఆధ్వర్యంలో స్థానిక మాతా శిశు ఆసుపత్రిలో కేక్ కటింగ్ చేసి, గర్భిణీ మహిళలకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది. జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ కన్వీనర్ జీడి రమేష్ ఆధ్వర్యంలో కారా?నా గడ్డ వృద్ధాశ్రమంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ ఎస్.సి సెల్ అధ్యక్షులు కోర్వి అరుణ్ కుమార్ హాజరై కేక్ కటింగ్ చేసి వృద్ధులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది. డిసిసి మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి తాజ్, మైనారిటీ నాయకులు లయీక్ ఆధ్వర్యంలో కరీముల్లా షా దర్గాలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరై పూల చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడంతోపాటు కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఇందిరా చౌక్ వద్ద నగర కాంగ్రెస్ అధ్యక్షులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ ను డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ స్వయంగా కట్ చేయడం జరిగింది. కరీంనగర్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల కృపా సాగర్ ఆధ్వర్యంలో పద్మనగర్ డిసిసి కార్యాలయం ముందు గల భవిత అనాథ ఆశ్రమంలో కేక్ కటింగ్ పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సత్తు మల్లేశం వెన్న రాజమల్లయ్య , కొరివి అరుణ్ కుమార్ మాట్లాడుతూ మానకొండూరు నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదం అభిమానంతో ఎమ్మెల్యేగా గెలుపొందిన కవ్వంపల్లి సత్యనారాయణ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా పార్టీ శ్రేణులను ఆదరిస్తూ ఎప్పటికప్పుడు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తూ ఈ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పెద్దదుక్కుగా నిలవడం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం బలోపేతం కోసం కృషి చేయడం జరిగిందని, సత్యనారాయణ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉంటూ అటు ప్రజలకు ఇటు కాంగ్రెస్ పార్టీకి సేవలందించడంతోపాటు మరెన్నో అత్యుత్తమ పదవులు చేపట్టాలని నిండు మనసుతో కోరుకుంటున్నామని అన్నారు. మానకొండూరు నుండి పద్మనగర్ ఇందిరా గార్డెన్స్ వరకు నియోజకవర్గ



కార్యకర్తలతో ర్యాలీగా వచ్చిన డీసీసీ చీఫ్ కవ్వంపల్లి సత్యనారాయణ ఇందిరా గార్డెన్స్ లో జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేక్ ను పార్టీ శ్రేణుల సమక్షంలో కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు, తన పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన వారికి, కార్యక్రమాలు చేసిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో నాయకులు ఎండి తాజ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, వెన్న రాజ మల్లయ్య, మడుపు మోహన్, నిహాల్, బొబ్బిలి విక్టర్, కాజా ఖాన్, అబ్దుల్ రెహమాన్, ములకల ప్రవీణ్, గంగుల దిలీప్, నెల్లి నరేష్, మామిడి సత్యనారాయణ పెద్ది, తిరుపతి, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, కామ్రెడ్డి రాంరెడ్డి, కర్ర రాజశేఖర్, చింతల కిషన్, మాదాసు శ్రీనివాస్, జొన్నల రమేష్, మూల జైపాల్, గాలి అనిల్ కుమార్,దన్ను సింగ్ ,కుర్ర పోచయ్య, హస్త పురం రమేష్, ఈశ్వరి, ములకల కవిత, హస్తపురం తిరుమల, హసీనా, సముద్రాల అజయ్, యోనా, శ్రీరాముల రమేష్,పహాద్, తోట అంజయ్య, అమేర్, యనమల మంజుల, షబానా, ఇమామ్, జ్యోతి రెడ్డి, కలీం, సుదర్శన్, బషీరుద్దీన్, హనీఫ్, ఇమ్రాన్, సమద్ నవాబ్, హసీనా, మాసూమ్,దుబ్బ నీరజ, బండి శరణ్య,అక్బర్ ఖాన్, కే కరుణాకర్ రెడ్డి,ఊరడి లత, తదితరులు పాల్గొన్నారు.

# స్వల్ప కాలిక రకాలను సాగుచేస్తూ నీటిని అదా చేయాలి





**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

మామునూర్ కృషి విజ్ఞాన కేంద్రం అధ్వర్యంలో నిర్వహిస్తున్న వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ యాత్ర సందర్భంగా నర్సంపేట డివిజన్లోని ఖానాపూర్ మండలంలో నిర్వహించిన జరిగింది. ఈ కార్యక్రమనికి నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డి, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ వర్శిటీ ఉపకులపతి డా. అల్దాస్ జానయ్య, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డి వరి పంటను ముందుగా సాగు చేయడం వల్ల కోత సమయంలో కళ్లలో తడవకుండా ఉంటుందని అలాగే యాసంగి పంట ముందుగా విత్తుకోవచ్చని దీని వలన పంట నష్టం జరగకుండా ఉంటుందని తెలిపారు. అలాగే పాకాల ఆయాకట్టులోని రైతులు వాన కాలంలో మరియు యాసంగిలో కూడా స్వల్ప కాలిక రకాలను సాగు చేయాలని దీని ద్వారా నీటి ఆదా అవుతుందని తెలిపారు. యూరియా వాడకాన్ని తగ్గించాలని దీని ద్వారా తెగుళ్ల మరియు చీడపీడల ప్రభావం తగ్గించవచ్చని రైతులకు సూచించారు. ప్రొఫెసర్ జయశంకర్ ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయాన్ని పాటించాలని దీని ద్వారా, రసాయన ఎరువులు, యూరియా వాడకం, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించవచన్నారు. అలాగే ప్రభుత్వ పథకాలు ఉపయోగించుకోవాలి, పంట మార్పిడి చేయాలని, నీటి వసతి తక్కువ ఉన్న భూమిల్లలో వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు ఎంచుకోవాలని సూచించారు దీని ద్వారా నీటి ఆదా అవుతుందని తెలిపారు. అలాగే జిల్లా కలెక్టర్ సత్య శారద వికసిత్ కృషి సంకల్ప్ యాత్ర మరియు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల ముచ్చట్లు యొక్క ముఖ్య ఉద్దేశాలు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతుల అమలు, కేంద్ర ప్రాయోజిత పథకాల ప్రయోజనాలపై రైతులకు అవగాహన కలిగించారు. అలాగే శాస్త్రవేత్తలు సూచించిన విధంగా ఖరీఫ్ సీజన్‌లో అనుసరించవలసిన యాజమాన్య పద్ధతులు, శాస్వత సాగు కోసం రైతులు వ్యవస్థాత్మకంగా ప్రణాళిక చేయాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమం రైతుల్లో శాస్త్రీయ అవగాహనను పెంపొందిస్తూ, సమగ్ర వ్యవసాయ విధానాల అమలుకు మార్గం వేసింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా. ఉమ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డా. శ్రీధర్, డా. వెంకన్న, డా. రాజు, వ్యవసాయ సహా సంచాలకులు దామోదర రెడ్డి, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఇతర రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు అనుకూలం

**హైదరాబాద్,జూన్10(జై భీమ్ న్యూస్):**

తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల్లో చూపించే ప్రభుత్వం అని ఐటీ- శాఖా మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ ప్రతిభకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారిందన్నారు. పెట్టుబడుల విషయంలో ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేయొద్దని, తెలంగాణకు వచ్చే పెట్టుబడులు ప్రతిపక్షాలకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం కొత్త పరిశ్రమలకు మెరుగైన అవకాశాలు కల్పిస్తోందని, తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహకాలు చూసి షైవ గ్రూప్ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పుకుందని తెలిపారు. తెలంగాణలో షైవా గ్రూప్ భాగస్వామిగా మారిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. షైవా గ్రూప్, టారానిస్ క్యాపిటల్ కలిపి రాష్ట్రంలో రూ.2,125 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో మంగళవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు తెలంగాణ అనుకూల ప్రదేశమన్నారు. తెలంగాణ పురోగతిలో భాగస్వామ్యమయ్యేందుకు ముందుకు వచ్చిన సంస్థలకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఏడాదిన్నరలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రైవేటు రంగంలో లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. ఏడాదిన్నరలో రూ.3లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు కుదిరాయని చెప్పారు. ప్రభుత్వంపై నమ్మకంతో పెట్టు-బడిదారులు ముందుకు వస్తున్నారన్నారు. యువత మన ఆస్తి.. వారిలో నైపుణ్యాలు నింపేందుకు స్కిల్ యూనివర్సిటీ- ఏర్పాటు-చేశామని తెలిపారు. రాష్ట్రం అవకాశాల గని.. ఆవిష్కరణలకు, అవకాశాలకు, ప్రతిభకు కేంద్రమని పేర్కొన్నారు. అంతర్జాతీయ భాగస్వాములను రాష్ట్రం ఆకర్షిస్తోందన్నారు. 18 నెలల్లో 3 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు కుదిరాయని, లక్ష మందికి తెలంగాణ యువతకు ఉపాధి లభించిందని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. 'తెలంగాణ ప్రభుత్వం కొత్త పరిశ్రమలకు మెరుగైన అవకాశాలు కల్పిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహకాలు చూసి శైవ గ్రూప్ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పుకుంది. 13 వందల కోట్లతో బయోటెక్ సంస్థ పెట్టుబడులు పెడుతున్నారు. ఐదు సంస్థల్లో 2100 కోట్లు-, 5 వేల మందికి ఉపాధి కలగనుంది. సాంకేతిక పరమైన కొత్త ఆవిష్కరణలకు ప్రభుత్వం పెట్టుబడి దారులకు సహకారం అందిస్తుంది. 18 నెలల్లో 3 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు, లక్ష మందికి తెలంగాణ యువతకు ఉపాధి లభించింది. కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి అడుగు నుంచే విమర్శలు చేస్తున్నారు. మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల్లో చూపిస్తున్నాం' అని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. 'పెట్టుబడులు రావడం లేదు, కంపెనీలు పోతున్నాయి అనే విమర్శలకు ఇది కౌంటర్ అన్నారు. తెలంగాణకు వచ్చే పెట్టు-బడులు ప్రతిపక్షాలకు కనిపించడం లేదా?. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో యువతకు మరింత ఉపాధి లభించనుంది. తెలంగాణ ప్రతిభకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారింది. పెట్టుబడుల విషయంలో ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేయొద్దు. పరిశ్రమల వాతావరణాన్ని డిస్టర్బ్ చేయొద్దు. భవిషత్తులో పెద్ద సంఖ్యలో పెట్టు-బడులు తీసుకొస్తాం' అని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు.

# వాంతులు నుండి కాపాడే రోటా వైరస్ వ్యాక్సిన్ గురించి వైద్య సిబ్బందికి శిక్షణ కార్యక్రమం





**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాంబశివరావు**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివ రావు అధ్యక్షతన తీవ్ర నీళ్ల విరోచనాలు వాంతులు నుండి కాపాడే రోటా వైరస్ వ్యాక్సిన్ గురించి డాక్టర్లకు, సూపర్వైజర్ ఆఫీసర్స్, ఫార్మసీ ఆఫీసర్స్, నర్సింగ్ ఆఫీసర్స్ శిక్షణ ఇవ్వడం జరిగింది. డాక్టర్ బి సాంబశివరావు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ మాట్లాడుతూ నోటి ద్వారా ఇచ్చే ఒక రోటా వైరస్ వ్యాక్సిన్ ఒక్క వాయల్లో 2 డోసేస్ ఉంటాయి, బిడ్డ పుట్టిన 6 ,10,14 వారాల వయసులో ఈ వ్యాక్సిన్ ఇస్తారు. తీవ్ర నీళ్ల విరేచనాలు వాంతులు, జ్వరం, కడుపునొప్పి, మూత్ర విసర్జన తగ్గడం, బరువు తగ్గడం లాంటి వాటిని నిరోధించడం కోసం రోటా వైరస్ వ్యాక్సిన్ చాలా ఉపయోగపడుతుంది. వ్యాధి నిరోధిక టీకా నిల్వల కోసం, పంపిణీ కోసం రూపొందించిన ఈవిన్ నెట్వర్క్(ఈవిన్ ) పోర్టల్ గురించి పైన శిక్షణ ఇవ్వడం జరిగింది. జిల్లాలో అర్హత కలిగిన వారందరికీ వ్యాక్సిన్ ఇచ్చి వ్యాధులు రాకుండా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆచార్య, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ అర్చన, వైద్యాధికారులు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంజీఎం ఉద్యోగుల విధుల నిర్లక్ష్యానికి పాల్పడుతున్న వారిపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి

**యూనియన్ ముసుగులో కొన్నేళ్లుగా విధులకు డుమ్మా**
**ప్రతీ నెల క్రమం తప్పకుండా జీతాలు వారికీ బదిలీలు ఉండవ్**
**చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు రూల్స్ అందరు ఉద్యోగులకు వర్తించవా?**
**తోటి ఉద్యోగుల గరం**
**ఉత్తర తెలంగాణలో ఉన్న పెద్ద ఆసుపత్రిలో కొన్నేళ్లుగా తిష్ట**
**బయోమెట్రిక్ అటెండన్స్ వారికీ వర్తించదు**
**జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలి**
**వెంటనే విజిలెన్స్ విచారణ జరిపించాలి**
**ప్రభుత్వ ఖాజానా కోట్ల రూపాయలు వృధా అవుతున్న వైనం**
**ప్రజా ప్రతినిధులు, అధికారులు కూడా స్పందించాలి తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల డిమాండ్**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో గత కొన్ని సంవత్సరాల నుండి తమకు కేటాయించిన విధులు నిర్వహించకుండా ప్రతీ రోజు యూనియన్ ముసుగులో బయట కార్యక్రమాలలో పాల్గొంటూ వారితో పాటు వారి అనుచరులను కూడా డ్యూటీలకు డుమ్మా కొట్టిస్తూ పుట్టిన రోజులు, పెళ్లిళ్లు, శుభ కార్యక్రమాలు, రాజ కీయ నాయకులకు దండలు, బొకేలు, షాలువాలు వేయడం వీరి దిన చర్యలో భాగం అనేది ఉద్యోగుల్లో తీవ్ర చర్చ జరుగుతుంది. ప్రభుత్వం నుండి జీతాలు తీసుకుంటూ ఏ ఒక్క రోజు కూడా విధులకు హాజరు కాక పోవడం అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరించడం తోటి ఉద్యోగులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వారు ఎందుకు డ్యూటీలు చేయరు? ప్రభుత్వం నుండి వారికి ఎటువంటి మినహా యింపు లేదు కదా అని ప్రశ్నిస్తున్నారు. ఎంజీఎంలో బయోమెట్రిక్ అటెండన్స్ వారికెందుకు వర్తించదు అని అధికారుల మీద తోటి ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీరికి అపాయింట్మెంట్ అయినప్పటి నుండి గత 36 సంవత్సరాలనుండి నగరం లోనే ఎలా తిష్ట వేసి ఉంటారని, మిగితా ఉద్యోగుల కు మాత్రం అయిదారు సంవత్సరాలకు ఒక సారి బదిలీలు చేస్తారనీ మరి వీరికెందుకు బదిలీలు చేయరని, ప్రభుత్వం నుండి రూల్స్ వీరికి ఎందుకు వర్తించవు అని ఇప్పటి కైనా రాష్ట్ర ఉన్నాతాది కారులు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు, తోటి ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.వరంగల్ జిల్లాలో పని చేస్తూ హన్మకొండ జిల్లాకు నాయకత్వం ఎలా వహిస్తారో... హన్మకొండ జిల్లాలో నాయకులే లేనటువంటి సంఘమా ఈ విషయం కేంద్ర కమిటీ నాయకులకు తెలియ ధా.. యూనియన్ భైలాలో అలాగే ఉందా అని వారి యూనియన్ నాయకులే మా నిఘా టీం తో మాట్లాడుచు వారి ఆవేదన వెలిబుచ్చారు. ఎంజీఎంలో యూనియన్ నాయకులుగా చెలా మని అవుచున్న ఉద్యోగులపై విజిలెన్స్ ఎంక్వయిరీ చేయించి చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు, ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. వీరిపై కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకో నట్లయితే కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.

# ఏజెన్సీ ప్రాంతాల్లోని స్థానికులకే ఉద్యోగాలు

**ఉట్నూరు, ఏటూరునాగారం ఐటిడిఎల అభివృద్ధికి రూ. 12 కోట్లు**
**గ్రామసభల అనుమతితోనే అటవీ అధికారుల చర్యలు ఉండాలి**
**ఏజెన్సీ ప్రాంత ఎమ్మెల్యేలతో సమీక్షలో మంత్రి సీతక్క**

**హైదరాబాద్,జూన్10(జై భీమ్ న్యూస్):**

ఏజెన్సీ ప్రాంతాల్లోని ఉద్యోగాలు స్థానికులకే దక్కెలాగా జిఓ నెం.3ను పునరుద్ధరించాలన్న పక్రియను ప్రభుత్వం ప్రారంభించిందని మంత్రి సీతక్క తెలిపారు. వెనకబడ్డ ఉట్నూరు, ఏటూరునాగారం ఐటిడిఎల అభివృద్ధికి రూ. 12 కోట్లు- ప్రత్యేకంగా కేటాయించినట్లు వెల్లడించారు. మంగళవారం మంత్రి సీతక్క అధ్యక్షతన మాసబ్ ట్యాంక్ లోని సంక్షేమ భవన్ లో గిరిజన, ఆదివాసి ఎంఎల్ఎల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ కానున్న డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్, ఎంఎల్ఎలు పాయం వెంకటేశ్వర్లు, వెడ్మ బొజ్జు పటేల్, కోవ లక్ష్మీ, అనిల్ జాదవ్, ఆదినారాయణ, -ట్రైకార్ ఛైర్మన్ బెల్లయ్య నాయక్, జిసిసి ఛైర్మన్ కోట్నాక్ తిరుపతి, -ట్రైబల్ సెక్రటరీ శరత్, ఎస్టి గురుకుల సంస్థ కార్యదర్శి సీతాలక్ష్మీ, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, జిసిసి, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు. రూ. 1,000 కోట్లతో రాజీవ్ యువ వికాశం, రూ. 12,600 కోట్లతో ఇందిర సౌరజల గిరి వికాసం, రూ.17,168 కోట్లతో ఎస్టి ఎస్డిఎఫ్ నిధులతో గిరిజనుల విద్య, ఆరోగ్యం, వసతి, ఉపాధి, మౌలిక వసతుల కల్పన వంటి ప్రజా ప్రయోజన పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కకు సమావేశం ధన్యవాదాలు తెలిపింది. ఏజెన్సీ పాంత్రాల్లో అటవీ శాఖ అధికారుల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులను ఎంఎల్ఎలు మంత్రి దృష్టికి తెచ్చారు. గ్రామ సభల అనుమతులు లేకుండా, పెసా చట్టాలను ఉల్లంఘిస్తు అటవీ అధికారులు ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారని అసంతృప్తిని వ్యక్తం చేశారు. తడోబా టైగర్ రిజర్వ్, కవ్వాల్ -టైగర్ రిజర్వు మధ్యలో ఉన్న ప్రాంతాన్ని కొమురం భీం కన్జర్వేషన్ రిజర్వుగా ప్రకటిస్తూ తెచ్చిన జిఓ నెం.49ను ఉపసంహరించుకోవాలని ఎంఎల్ఎలు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో గ్రామసభ అనుమతి లేకుండానే గ్రామంలో ప్రవేశించి ఫారెస్ట్ ఏరియా పేరుతొ భూములను స్వాదీనం చేసుకోవడాన్ని వారు తప్పుపట్టారు. గ్రామసభ అనుమతి లేకుండా గిరిజన గ్రామల్లో, పొలాల్లో అటవీశాఖ అధికారులు ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వన్ని విజ్ఞప్తి చేస్తూ సమావేశం తీర్మానించింది. రాజీవ్ యువ వికాసం, ఇందిర సిరి జల వికాసం, అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల పై ప్రదానం గా చర్చ జరిగింది. డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్ ను ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ ఐటిడిఎల ద్వారా ఇందిరమ్మ ఇండ్లు సాధించుకున్నామన్నారు. ఎస్టిలకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ప్రత్యేక కోటా కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇందిరా సౌర జల గిరి వికాసం ద్వారా గిరిజన రైతుల భూముల్లో సిరులు పండించబోతున్నామన్నారు. గిరిజన సంక్షేమ శాఖను ముఖ్యమంత్రి బలోపేతం చేసే దిశలో అడుగులు వేస్తున్నారన్నారని, రూ. 17,168 కోట్లు- కేటాయించారని తెలిపారు. పెసా నిబంధనలకు విరుద్ధంగా అటవీ శాఖ తెచ్చిన జిఓ 49 ని ఉపసంహరించుకోవాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎంఎల్ఎలు కోరుతున్నారన్నారు. వారి అభిప్రాయాలను ముఖ్యమంత్రి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు తీసుకుంట్టామని మంత్రి సీతక్క హామినిచ్చారు. గిరిజన సంక్షేమ శాఖలో పెండింగ్ బిల్లులు ఉన్నాయని, వాటిని సిఎం, డిప్యూటీ- సిఎం దృష్టికి తీసుకెళ్లి విడుదల చేయిస్తామని తెలిపారు. మన సంస్కృతితోనే మన అస్థిత్వం కపాడబడుతుందని, అందుకే మన సంస్కృతిని, కళలను కపాడుకునేలా చర్యలు తీసుకుంమని చెప్పారు. గిరిజన విద్యా సంస్థల్లో జాతి గొప్పతనాన్ని చాటేలా మన అటలు, పాటల ద్వారా మన సంస్కృతిని చాటి చెప్పేల చర్యలు తీసుకుందామన్నారు. జననం నుంచి మరణం వరకు ఆదివాసుల జీవితాలను అక్షర బద్ధం చేసి భవిష్యత్తు తరాలకు అందిద్దామన్నారు. భద్రాచలం లో ఏర్పాటు- చేసిన -ట్రైబల్ మ్యూజియం తరహాలోనే ఇతర ఐటిడిఎల్లో మ్యూజియంలను, లైబ్రరీలను ఏర్పాటు- చేయాలన్నారు. ఏజెన్సీ ఏరియాలో ప్రత్యేక జాబ్ మేళాలను ఏర్పాటు- చేసి యువతకు ఉపాధి మార్గాలు కల్పిస్తామన్నారు. త్వరలో మహబూబాబాద్, ఆసిఫాబాద్లలో జాబ్ మేళాలు ఏర్పాచు చేస్తామని, గిరిజన సంక్షేమ శాఖలో అంతర్ భాగంగా ఉన్న సంస్కృతిక విభాగాన్ని బలోపేతం చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయిస్తామన్నారు. గతంలో ఐటిడిఎ పరిధిలో ఉన్న 26 శాఖలను తిరిగి ఐటిడిఎ గోడుగు కిందికి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామన్నారు. అంబేద్కర్ ఓవర్సిస్ స్కాలర్ షిప్లో గిరిజన విద్య సంస్థల్లో చదువుకున్న విద్యార్థులకు 40 నుంచి 50 శాతం రిజర్వేషన్ అమలు చేసేలా నిర్ణయం తీసుకుంటామన్నారు. గిరిజన ఎంఎల్ఎల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ముఖ్యంత్రి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిర్ణయాలను అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని సీతక్క హామినిచ్చారు. అంతకు ముందు మంత్రి సీతక్క సంక్షేమ భవన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ట్రైబల్ కెఫటేరియాను ప్రారంభించి, -ట్రైబల్ దేవాలయాలను దర్శించు కున్నారు. గిరిజనులు, అటవీ ప్రాంత వాసులకే పరిమితమైన చిరు, తృణ ధాన్యాలు, కల్తీకి తావులేని సహజ సిద్ధమైన ఆటవీ ఉత్పత్తులతో తయారుచేసిన చిరుతిళ్లు, వంటకా లను రాష్ట్ర ప్రజలందరికి రుచి చూపేందుకు కెఫ్ ఏర్పాటు- చేసిందన్నారు. అటవీ ఉత్పత్తు లతో తయారుచేసిన చిరుతిళ్లు, ఇతర వంటకాలను ప్రజలందరికీ పరిచయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, హైదరాబాద్ లోని మాసాబ్ ట్యాంక్ వద్ద గల తెలుగు సంక్షేమ భవన్లో గిరిజన మ్యూజియం ముందు గిరిజన ఆహారశాల పేరుతో స్టాల్ ఏర్పాటు- చేశారు. 20 రకాల -ట్రైబల్ వంటకాలు ను అందుబాటు- లో ఉంచారు. మంత్రి సీతక్క గిరిజన వంటలను రుచి చూశారు. గిరిజన ఆడిటోరియంలో ప్రదర్శించిన ఆదివాసుల ఆరాధ్య దైవం కొమురం భీం పోరాటం, అమరత్వం ఇతివృతంగా రూపొందించిన కొమరం భీమ్ డాక్యుమెంటరీ చిత్ర ప్రదర్శనను గిరిజన ఆదివాసి ఎంఎల్ఏ లతో కలిసి సీతక్క వీక్షించారు.

# అన్నం పెట్టమంటే కోడలు చెప్పుతో కొడుతుంది

**కోడలిని అన్నం పెట్టమంటే చెప్పుతో కొడుతుందని కలెక్టరేట్ లో ఫిర్యాదు చేసిన వృద్ధ దంపతులు**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

పరకాల మండలం సీతారాంపూర్ గ్రామానికి చెందిన కొమురమ్మ, సమ్మయ్య అనే వృద్ధ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆస్తి పంచిపెట్టిన తరువాత తమకు అన్నం పెట్టడం లేదని, అన్నం పెట్టమంటే కోడలు చెప్పుతో కొడుతుందని ఆవేదన వ్యక్తం చేసిన వృద్ధ దంపతులు.. తమను పట్టించుకోని వారికి ఆస్తి ఎందుకు ఇవ్వాలని, తమ ఆస్తి తమకు ఇప్పించాలని విజ్ఞప్తి చేస్తున్న వృద్ధ దంపతులు.

# బస్ పాస్ ధరల పెంపుపై నిరసన

**బస్ భవన్ ముట్టడికి కవిత యత్నం**
**రోడ్డుపై బైఠాయించడంతో అరెస్ట్**
**బస్ భవన్ ఎదుట బిఆర్ఎస్వి మెరుపు ధర్నా**

**హైదరాబాద్,జూన్10(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ జాగృతి నేత, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టయ్యారు. పెంచిన బస్ పాస్ ధరలను వెంటనే తగ్గించాలంటూ తెలంగాణ జాగృతి కార్యకర్తలతో కలిసి మంగళవారం బస్ భవన్ను ముట్టడించేందుకు కవిత ప్రయత్నించారు. ఆ క్రమంలో ఆమె ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆమె రోడ్డుపై బైఠాయించడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ఈ మేరకు కవిత, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. కవిత ధర్నాతో స్థానికంగా ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. దీంతో కల్వకుంట్ల కవితను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఆమెను చంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్కు తరలించారు. తెలంగాణ ప్రజలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడ్డగోలుగా దోచుకుంటోందని.. విద్యార్థులు, ప్రజలపై తీవ్ర భారం పడుతోందని ఈ సందర్భంగా కవిత ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రాయణ గుట్ట పోలీస్ స్టేషన్కు కవితను తరలించడంతో జాగృతి కార్యకర్తలు సైతం భారీగా పోలీస్ స్టేషన్కు చేరుకుని పోలీసులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అన్ని రకాల బస్ పాస్ ఛార్జీలను టీజీఎస్ఆర్టీసీ పెంచింది. ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్తోపాటు- మెట్రో డీలక్స్ ఛార్జీలనూ పెంచేసింది. మరోవైపు పెంచిన బస్ పాస్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులు బస్ భవన్ ఎదుట మెరుపు ధర్నా చేపట్టారు. ధర్నాకు దిగిన అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షుడు పడాల సతీష్, కడారి స్వామి యాదవ్తో పాటు- బీఆర్ఎస్వీ శ్రేణులను, విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సు పాస్ ఛార్జీలు పెంచడం వల్ల పేద విద్యార్థులపై ఆర్థిక భారం పడుతుంది. ఒక్కో విద్యార్థిపై రూ. 250 నుంచి రూ. 350 వరకు భారం పడుతోంది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విద్యార్థులపై ఈ విధమైన భారం ఏదీ విధించలేదు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి, ఒకవైపు బస్సులను పెంచక విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ.. మరోవైపు చార్జీలు పెంచి విద్యార్థులపై రేవంత్ సర్కార్ ఆర్థిక భారాన్ని మోపుతుందని గెల్లు శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. పెంచిన బస్సు చార్జీలను వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. దాదాపు 20 శాతం మేర ఛార్జీలను పెంచడంతో హైదరాబాద్ నగర వాసులపై అధిక భారం పడనుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. అయితే ఈ బస్ పాస్ ఛార్జీల పెంపుపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇప్పటికే స్పందించారు. బస్ పాస్ ఛార్జీలు పెంచి చాలా కాలమైందని.. ఈ నేపథ్యంలో వాటిని పెంచాల్సి వచ్చిందంటూ వివరణ ఇచ్చారు. బస్ ఛార్జీల పెంపు నేపథ్యంలో ప్రజలపై ఆర్థిక భారం పడుతుందంటూ ఆర్టీసీ క్రాస్ రోడ్స్లోని బస్ భవన్ను ముట్టడించేందుకు యత్నించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టయ్యారు.




జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా



# చిన్నారుల సమక్షంలో పుట్టిన రోజు వేడుకలు

## బసవతారకం ఆస్పత్రిలో కేక్ కట్ చేసిన బాలకృష్ణ

ప్రముఖ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రిలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఆసుపత్రి సిబ్బంది, చిన్నారుల సమక్షంలో బాలకృష్ణ కేక్ కట్ చేశారు. చిన్నారులకు ఈ సందర్భంగా ఆయన బహుమతులను అందజేశారు. ఎన్టీఆర్ దంపతుల విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయసు కేవలం ఒక నంబర్ మాత్రమేన్నారు. బాలకృష్ణ అంటే ఏంటో ఇక నుంచి చూపిస్తానని అన్నారు. నా దృష్టిలో నంబర్ పెద్ద విషయం కాదు. నా వయసు అందరికీ తెలిసిందే. తల్లిదండ్రుల దీవెనలతో 64 ఏళ్లు పూర్తి చేసుకున్నా. మా నాన్న కోరిక మేరకు ఒకసారి మెడిసిన్ ఎంట్రెన్స్ రాశాను. మెడిసిన్ చదవలేదు కానీ.. సినిమాల్లో డాక్టర్ పాత్రలు చేశాను. 15 ఏళ్ల క్రితం బసవతారకం ఆసుపత్రికి ఛైర్మన్ అయ్యాను. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వైద్యం అందించేలా కృషి చేస్తున్నాం. బాలకృష్ణ అంటే ఏంటో ఇక నుంచి చూపిస్తాను. నాకు చాలా పొగరని అందరూ అనుకుంటారు.. అవును నన్ను చూసుకొనే నాకు పొగరు. బిరుదులకు నేను అలంకారమేమో గానీ.. బిరుదులు నాకు అలంకారం కాదు. బిరుదులు వస్తుంటాయి.. కానీ మన పని మనం చేసుకుంటూ పోవాలని బాలకృష్ణ అన్నారు. ఇకపోతే బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా సినీ, రాజకీయ ప్రముఖులు విషెస్ తెలిపారు. అభిమానుల కోసం పుట్టినరోజు కానుకగా ఆయన నటిస్తోన్న 'అఖండ 2' నుంచి పవర్‌ఫుల్ టీజర్‌ను చిత్రబృందం పంచుకుంది. ప్రస్తుతం అది భారీ వ్యూస్‌తో సోషల్ మీడియాలో –ట్రెండింగ్‌లో ఉంది. సెప్టెంబర్ 25న ఈ సినిమా విడుదల కానుంది.




# కుబేరకు దేవిశ్రీప్రసాద్ టెన్షన్

## పెండింగ్‌లో రీ రికార్డింగ్ పనులు

శేఖర్ కమ్ముల దర్శకత్వంలో కుబేర అనే సినిమా ప్రేక్షలు ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. ధనుష్ హీరోగా, నాగార్జున కీలక పాత్రలో నటిస్తున్న ఈ సినిమాలో రష్మిక మరో కీలక పాత్రలో నటిస్తోంది. ఇక ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ దాదాపు ఏడాదిన్నర క్రితం మొదలైంది. సినిమా అనౌన్స్‌మెంట్ అయితే మూడేళ్ల క్రితమే వచ్చింది. ఎట్టకేలకు ఈ సినిమా ఈ నెల 20వ తేదీన ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది. అమెజాన్ ప్రైమ్‌తో ఉన్న అగ్రిమెంట్స్ కారణంగా ఆ విడుదల తేదీని మార్చలేని పరిస్థితి. అయితే సినిమా రిలీజ్‌కు ఇంకా పది రోజులుంది కానీ ఇంకా ఒక సాంగ్ పూర్తి కాలేదు, అలాగే సినిమా రీ–రికార్డింగ్ కూడా పూర్తి కాలేదు. ఈ విషయాన్ని స్వయంగా నిర్మాత ఏషియన్ సునీల్ తాజా ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఇక మరో మూడు రోజుల్లో సినిమాకు సంబంధించిన ట్రైలలర్ కట్ రిలీజ్ కావాల్సి ఉంది. ఆ తర్వాత మరో రెండు రోజులకు మరో సాంగ్ రిలీజ్ కావాల్సి ఉంది. దేవిశ్రీ ప్రసాద్ కారణంగా ఎప్పుడూ సినిమాకు లాస్ట్ మినిట్ టెన్షన్ ఏర్పడినట్లుగా సినీ వర్గాల వారు చెబుతున్నారు. శేఖర్ కమ్ముల తన టీంతో కలిసి సినిమాకు సంబంధించిన పెండింగ్ వర్క్ పూర్తి చేయడానికి శాయశక్తులా కృషి చేస్తున్నాడు. సినిమాకు ఇప్పుడిప్పుడే కాస్త బజ్ పెరుగుతోంది. అయితే దేవిశ్రీ ప్రసాద్ తన అవుట్‌పుట్ ఇచ్చేవరకు సినిమా విషయంలో టెన్షన్ తప్పదని విశ్లేషకులు భావిస్తున్నారు. ఎందుకంటే ఈ మధ్యకాలంలో సంగీత దర్శకులు రీ–రికార్డింగ్ లేట్ చేయడంతో కొన్నిసార్లు సినిమాలు వాయిదాలు వేసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడు తున్నాయి. ఈ నేపథ్యంలో దేవిశ్రీ ప్రసాద్ ఏం చేస్తాడో చూడాలి.

# తిరమలలో బాలయ్య అభిమానుల సందడి



## 650 కొబ్బరికాయలు కొట్టిన అభిమానులు

నేడు నటసింహం, పద్మభూషణ్ అవార్డు గ్రహీత నందమూరి బాలకృష్ణ 65వ జన్మదినం సందర్భంగా అభిమానులు తిరుమలలో బాలయ్య జన్మదిన వేడుకలు నిర్వహించారు. బాలయ్య బర్త్ డే కావడంతో అభిమానులు పండుగలా జరుపుకున్నారు. ఇందులో భాగంగా తిరుమలలోని అఖిలాండం వద్ద బాలయ్య పుట్టినరోజు వేడుక ఘనంగా జరిగింది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ బి. శ్రీధర్ వర్మ నేతృత్వంలో జరిగిన ఈ వేడుకలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా 650 కొబ్బరికాయలు పగలగొట్టి, 6.5 కిలోల కర్పూరంతో భారీ హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీధర్ వర్మ మాట్లాడుతూ.. 'బాలయ్య సినిమాలతో పాటు, బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా ప్రజలకు అద్భుత వైద్య సేవలు అందిస్తున్నారు. ఆయన ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని తిరుమల వెంకన్నను ప్రార్థిస్తున్నాము' అని తెలిపారు. ఈ వేడుకల్లో రుపేష్ వర్మ, సుబ్బు ఇతర ప్రముఖులు పాల్గొని సందడి చేశారు. బాలయ్య జన్మదినం సందర్భంగా భక్తి, ఉత్సాహం, జోష్‌తో నిండిన ఈ ఈవెంట్ తిరుమలలో హైలైట్‌గా నిలిచింది. బాలకృష్ణ అభిమానులకు ఈ వేడుకలు పండగలా మారాయి.

# మాల్దీవుల బ్రాండ్ అంబాసిడర్‌గా కత్రినా

పర్యాటకులకి మాల్దీవ్స్ ఎంతటి ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇస్తుందనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. నీలి రంగు సముద్రం చూస్తుంటేనే మనసు పులకరించిపోతుంది. అయితే మాల్దీవ్స్ జీవితంలో ఒక్కసారైన చూడాలని చాలా మందికి కల ఉంటుంది. ఇప్పుడు మాల్దీవులకి గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా కత్రినా కైఫ్ ఎంపికయింది. మాల్దీవులను ప్రముఖ పర్యాటక గమ్యంగా పరిచయం చేయడంలో భాగంగా కత్రినాని అంబాసిడర్‌గా ఎంపిక చేసినట్టు మాల్దీవుల టూరిజం ప్రమోషన్ సంస్థ అయిన మాల్దీవ్స్ మార్కెటింగ్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ కార్పొరేషన్ తాజాగా ప్రకటించింది. కత్రినా కైఫ్ రాయబారిగా ఎంపిక కావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ.. మాల్దీవులు అనేవి సహజసిద్ధమైన అందం, ఎంతో ప్రశాంతంగా ఉండే ప్రదేశం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పర్యాటకులని పెంచేందుకు, వారికి అత్యుత్తమ అనుభవాలను అందించేందుకు నా వంతు కృషి చేస్తానని కత్రినా స్పష్టం చేశారు. మరోవైపు, మాల్దీవ్స్ రాజకీయంగా కూడా భారత్ సంబంధాలు మెరుగుపరచుకునేందుకు ప్రయత్నిస్తున్నట్టు– తెలుస్తుంది. మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముఇజ్జు ఇచ్చిన ఆహ్వానానికి సానుకూలంగా స్పందించిన , భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జూలై నెలలో మాల్దీవులకు వెళ్లే అవకాశముందంటూ నెట్టింట ప్రచారం జరుగుతుంది. ఇదే నిజమైతే ముఇజ్జు అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రధాని మోదీ మొదటి పర్యటన అవుతుంది. కత్రినా –కై–ఫ్ గ్లోబల్ అంబాసడర్‌గా, మరోవైపు ప్రధాని మోదీ పర్యటన ..ఈ రెండు సంఘటనలూ మాల్దీవులను ఒక ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా బలోపేతం చేయడం ఖాయం అని నెటిజన్స్ అంటున్నారు.

